3.7347

జగదేకవీర బి.విఠలాచార్య అపూర్వసృష్టి నిర్మాత నిర్వాత్ర ప్రొడక్షన్స్ జైభేతాళ 3D స్టీరియో విజన్

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 231 - Licenced to post Without prepayment — హైదరాబాదు - శుక్రవారం - 18-10-1985 సంపుటం - 72 - సంచిక: 197 - పుటలు:

నేనెందుకు రాజీనామా ఇవ్వాలి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 17 :

నేనెందుకు రాజీనామా చేయాలి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి ప్రయత్నించినందుకా అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేటి రాత్రి ప్రశ్నించాడు.

రిటైరయిన ఉద్యోగులకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుదృష్ట్యా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు చేసిన డిమాండును విలేకరులు ప్రస్తావించినప్పుడు ఆయన ఈ విధంగా ప్రశ్నించాడు.

ప్రజాస్వామ్యే బిలువలను కాపాడడానికి అని ఒక విలేకరి అనగా నేను కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడ్డాను. వ్యక్తిగతంగా కాకపోయినా ప్రజల కోసమే చేశాను అని ఆయన అన్నాడు.

కోర్టు తీర్పులు వ్యతిరేకంగా వచ్చిన దృష్ట్యా గతంలో శ్రీ నీలం సంజీవరెడ్డి వంటివారు రాజీనామా చేశారనే విషయం ప్రస్తావించగా పెద్దవారి విషయంలో నేనేమి వ్యాఖ్యానించదలచుకోలేదు. అని శ్రీ రామారావు అన్నాడు.

కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితి పరిశీలించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఈ సాయంత్రం నగరానికి తిరిగి వచ్చిన అనంతరం రాత్రి 7—30 గంటలకు ఆయన అనిడ్స్ నివాసంలో విలేకరుల గోష్ఠి జరిగింది.

సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా ఉత్పన్నమైన సూతన పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గోష్ఠి ఏర్పాటైనందువల్ల పెద్దసంఖ్యలో విలేకరులు, ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి రాగానే మొదట అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో ఏర్పడిన కరువు పరిస్థితిని వివరించాడు. మెట్టప్రదేశాలు, ముఖ్యంగా వేడుకనగవడం దెబ్బతిందని, కరువుప్రాంతాలలో పంటలు నష్టపోయిన సన్నకారు, చిన్నకాడు రైతులకు ఎకరువులు, విత్తనాల విషయంలో సబ్సిడీ ఇస్తారని ఆయన చెప్పాడు. హరిజన, గిరిజన రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తామని పశుగ్రాసం తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించాడు.

ఆ తర్వాత విలేకరులు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గురించి అడగగా నేనేమి వ్యాఖ్యానించదలచుకోలేదని మొదట ఆయన అన్నాడు, అయితే ఆ తర్వాత విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన యథాప్రకారం జవాబిచ్చాడు.

ప్రభుత్వం నిజంచెప్పలేదని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్య గురించి అడగగా ప్రభుత్వంలో ముఖ్యమంత్రికే కాక ఇతరులకు కూడా ప్రమేయం ఉంటుంది అని ఆయన చెప్పాడు.

రాష్ట్ర ప్రయోజనాలకోసమే సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసిందని సుప్రీంకోర్టు తీర్పైనా పాటిస్తానని అన్నాడు చెప్పమని ఇప్పుడుకూడా చెబుతున్నామని శ్రీ రామారావు అన్నాడు.

తీర్పుదృష్ట్యా రిటైరైన ఉద్యోగులను తిరిగి నియమిస్తారా అని ప్రశ్నించగా తీర్పును పరిశీలించదలిచ్చండి అని ఆయన చెప్పాడు. 86 కోట్లు ఎలా అవుతుందనే వివరాలు తెలుపలేదని చేసిన వ్యాఖ్య గురించి అడగగా గోష్ఠి కి హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కాపణ్ కుమార్, ముఖ్యమంత్రి అంతరంగిక కార్యదర్శి శ్రీ రాఘవేంద్రరావు వివరాలు తెలిపినట్లు చెప్పాడు,

అసెంబ్లీలో పాటు అన్ని వివరాలతో కూడిన అఫిడవిట్‌ను జతచేశామని తెలిపాడు. తీర్పు ప్రతికోసం ఎదురు చూస్తున్నామని ప్రధాన కార్యదర్శి చెప్పాడు.

న్యాయశాఖమంత్రుల సమావేశంలో లోగడ కోర్టు తీర్పు గురించి ప్రస్తావించడం తప్పుగా భావిస్తున్నారా అని అడగగా లేదని శ్రీ రామారావు అన్నాడు. అది నాబాధ్యత సమావేశం ఏర్పాటైంది అని ఆయన ప్రశ్నించాడు.

ఈ వ్యవహారంలో మీకెవరైనా తప్పుగా పలహా ఇచ్చినట్లుగా భావిస్తున్నారా అని అంటే లేదు నా ప్రజల సంక్షేమంకోసం రాష్ట్ర సంక్షేమంకోసం ఇది చేశాను కోర్టు తీర్పును గౌరవిస్తాను అని ముఖ్యమంత్రి అన్నాడు.

కోర్టు తీర్పు వెనుక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉందనిగాని భారత అటార్నీ జనరల్ తీరును పరిగా వాదించలేదనిగాని అనుమానిస్తున్నారా అని అడగగా లేదు నెనెవరిని అనుమానించడంలేదు అని ఆయన చెప్పాడు.

కోర్టుతీర్పు కారణంగా ఉద్యోగులకు చెల్లించవలసిన 86 కోట్ల రూపాయలను ప్రత్యేక సహాయంగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరతారా అని అడగగా కోరమని ఆయన తెలిపాడు! అయితే కరువు సహాయాన్ని నేవ్ అండ్ మీన్స్‌వద్దుగాక పూర్తిగాక సహాయంగా ఇవ్వాలని కోరుతామని ఆయన చెప్పాడు,

కరువు పరిస్థితి పరిశీలించేందుకు త్రికరణ రెండు రోజులపాటు సమావేశాలు జరపాలని జిల్లా ప్రజాపరిషత్ బోర్డులను ఆదేశించామని ఆయన తెలిపాడు,

మంత్రులు ఇకనుంచి ఉదయంపూట తమ సమయాన్ని అధికార కార్యక్రమాలకు, సమీక్ష సమావేశాలకు పరిమితం చేసి సాయంత్రం పూటల్లో మాత్రమే ప్రజలను కాసనసభ్యులను కలుసుకోవాలని తీర్మానించామని ఆయన చెప్పాడు.

ఎన్టీఆర్ ప్రశ్న

ఇటలీ ప్రభుత్వ రాజీనామా

రోమ, అక్టోబరు 17 :

పాలస్తీనా టెర్రరిస్టులు ఇటీవలఇటలీ ప్రయాణికుల నౌకను దారిమళ్ళించడం గురించి చెలరేగిన వివాదం పలితంగా ఇటలీ సంకీర్ణ మంత్రి వర్గంనుంచి రిపబ్లికన్ పార్టీ ఉపసంహరించుకోవడంతో శ్రీ బెట్టినో క్రాక్సి నాయకత్వంలోని ప్రభుత్వం రాజీనామా చేసింది.

పాలస్తీనా లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు శ్రీ అబూఅబ్బాస్ గత శనివారం ఇటలీ మంచి యుగోస్లావియా వెళ్ళిపోవడానికి ప్రభుత్వం అనుమతించింది. రిపబ్లికన్ పార్టీ మంత్రులు ఇందుకు వ్యతిరేకించారు.

శ్రీ కాక్సి, ప్రభుత్వం రాజీనామాకు దేశాధ్యక్షుడు శ్రీ ఫ్రాన్సెస్కో కోసిగాకు సమర్పించారు. ప్రస్తుతానికి పదవిలో కొనసాగవలసిందిగా శ్రీ కోసిగా ఆయనను కోరాడు.

శ్రీ కోసిగా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయమై రేపు ఇటలీ రాజకీయ వేత్తలతో చర్చలు ప్రారంభిస్తాడు.

ప్రెస్ బిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 17

పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరంగించే ప్రెస్ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టబోదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేటి రాత్రి స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి ఇంట్లో జరిగిన విలేకరుల గోష్ఠిలో ప్రెస్ బిల్లు విషయం విలేకరులు ప్రశ్నల వర్షం కురిపించగా తర్వాత ముఖ్యమంత్రి ఈ మేరకు విస్పష్ట ప్రకటన చేశారు, ఒక రాష్ట్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ లేనివన్నీ ఊహిస్తున్నారు. కాబట్టి నిస్తరణ గురించి ప్రెస్‌బిల్లు గురించి రాస్తున్నారు. అని ముఖ్యమంత్రి అన్నాడు. తమ ప్రభుత్వం బిల్లు పెట్టే విషయంలో తొందరపడడంలేదని. అయితే ఈ రాత్రల విషయమేమిటి అని ఆయన అన్నాడు. మీ అందరికీ బిల్లు విషయం పత్రికలవిస్తున్నప్పటికి మీదు ఇలా రాస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ స్కాండల్స్ అని పరిష్కారం అని ఆయన అన్నప్పుడు ఎల్లో జర్నలిజంను సమర్థించాలనే అభిప్రాయం తమకెన్నడూ లేదని విలేకరులు స్పష్టం చేశారు.

తర్వాతి అనంతరం జిల్లా ప్రజాపరిషత్ బోర్డుసమావేశాలకు విలేకరులను రాని వ్యక్తిపోవడం గురించి ప్రస్తావించగా అవి సమీక్ష సమావేశాలు మాత్రమేనని సమావేశం జరిగిన తర్వాత విలేకరులకు వివరాలు తెలుపుతామని ముందుగానే చెప్పారు అని ముఖ్యమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు కూడా గురించి చెప్పగా రాశాడు అందువల్లనే ఈ బిల్లును శేవాలనుకున్నాను అని శ్రీ రామారావు చెప్పాడు.

అటువంటిరాతలు రాసే పత్రికలపై చర్య తీసుకోకుండా మిమ్మలెవరు అడ్డుకున్నారు. అని వెంటనే విలేకరులు ప్రశ్నించారు.

పత్రికాస్వేచ్ఛను అరికట్టాలని తమకు లేదని అటువంటిరాతలు రాసేవారిపై చర్యకు జరిగిందని ఆయన తెలిపాడు.

భార్యను భర్త అపహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 17 :

గోకుల్‌నగర్ క్రాస్‌రోడ్స్ సమీపంలో గత రాత్రి ఒక స్త్రీని అమెభర్త అని స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి అపహరించుకు పోయినట్లు తెలిసింది.

శ్రీ ఒమర్ అనే వ్యక్తి కొడి అరేబియాలో ఉద్యోగంచేస్తూ హైదరాబాదులో ఉన్న తన భార్య శ్రీమతి బిల్కీస్ సుల్తానాకు వివరీతంగా డబ్బు పంపుతూ వచ్చేవాడిని. అమె తన యింట్లో అద్దెకు ఉన్నవ్యక్తి శ్రీ కైలర్‌తో కలిసి మందుకు డుకాణం పెట్టాలని, దానికి అమెకు, అమె భర్తకు గల కొద్దికాలంగా మనస్పర్థలు ఏర్పడ్డాయని పోలీసులు తెలిపారు.

బుధవారం రాత్రి శ్రీమతి బిల్కీస్ సుల్తానా తన వ్యాపార పార్టనర్ శ్రీ కైలర్‌తో స్కూటర్‌పై వెడుతుండగా అమె భర్త మరికొందరితో కారులో వెంబడించి శ్రీమతి సుల్తానాను ఎత్తుకు పోయినట్లు పోలీసులు చెప్పారు.

హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజేంద్రప్రసాద్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా కేంద్ర సిబ్బంది ఆందోళన

హైదరాబాద్, అక్టోబరు 17 :

కేంద్రప్రభుత్వ ఉద్యోగులు తమ కోర్కెల సాధనకు దేశవ్యాప్తంగా ఆందోళన ప్రారంభించనున్నట్లు "నేషనల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్" అధ్యక్షుడు శ్రీ పి.ఆర్. కుమార్ మంగళం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పాడు.

కాన్ ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహకవర్గం ఈ నెలాఖరులో ఢిల్లీలో సమావేశమవుతుందని. తర్వాత ఆందోళన కార్యక్రమం గురించిన వివరాలు ప్రకటిస్తామని ఆయన తెలిపాడు.

రాజ్యాంగం 310 అధికారణ, 311వ అధికరణలో (2)(బి) నిబంధన నవరిం చాలని, 80 శాతం పనిచేసే తాత్కాలిక ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని, బోర్డులవేతన సంఘం నివేదిక త్వరలో పూర్తిచేయాలని, కాజువల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కేంద్రప్రభుత్వ ఉద్యోగులు ప్రధానంగా కోరుతున్నారు.

రాజ్యాంగం 310వ అధికరణ, 311వ అధికరణ (2) (బి) నిబంధనలను ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన వ్యాఖ్యలవల్ల బాధితులైన కొందరు ఉద్యోగులు దాఖలు చేసిన రివ్యూపిటిషన్‌లో తమకుకూడా వినే దాడుగా చేర్చాలనికాన్ ఫెడరేషన్ సుప్రీంకోర్టును కోరినట్లు శ్రీ కుమార్ మంగళం చెప్పాడు.

ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఎలాంటి విచారణ లేకుండా సోకాజ్ నోటీసు జారీచేయకుండా ప్రభుత్వం తన ఉద్యోగులను తొలగించవచ్చు. అక్రమాలు ఉద్యోగులకు ఇది తప్పనిసరి సమస్యగా ఉంది అని శ్రీ కుమారం మంగళం అన్నాడు.

కాన్ ఫెడరేషన్ ప్రతినిధులు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వి.పి. సింగ్‌ను శుక్రవారం ఢిల్లీలో కలుసుకుంటారని సాయంత్రం ర్యాలీ నిర్వహిస్తారని ఆయన తెలిపాడు.

ఫ్రెంచి రచయితకు నోబెల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబరు 17 :

ఫ్రెంచి నవలాకారుడు శ్రీ క్లాడ్ సైమన్ 1985 సంవత్సరపు నోబెల్ సాహిత్య బహుమతిని గెలుచుకున్నారని స్వీడిష్ అకాడమీ ప్రకటించింది.

పథకాల మంజూరులో కేంద్రం జాప్యం చేస్తోంది

న్యూఢిల్లీ, అక్టోబరు 17 :

వివిధ పథకాలను ఆమోదించకుండా దీర్ఘకాలంగా జాప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలుగుదేశం పార్టీ [illegible] అన్నారు.

[illegible] పథకాలను పరిశీలించి ఆమోదించగలమని కేంద్రం చేసిన హామీలు వమ్ముఅయాయని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ "దొరవ" మంత్రులకు కాబినెట్ అన్నదాంపడటంలేదని శ్రీ ఉపేంద్ర తమలో అన్నారు, పేదలకు తగ్గింపు ధరలకు తగ్గించు ధరలకు తిండిగింజలు సరా చేస్తామనే ప్రధాని ప్రకటనను స్వాగతించి ఇదే పథకాన్ని తెలుగుదేశం అమలుచేస్తే "జనాకర్షక పథకా"మన్నారు ఇది కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి తెలుపుతోందని ఆయన అన్నారు.

కేంద్రం వల్ల ప్రాంతాలు తొలగిపోవటంటే విమర్శ చేస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానంగా మాకు కేంద్రం వల్ల ప్రాంతాలు ఎన్నడూలేవని, ఆర్థిక సంబంధంలేని విషయాలు కూడా దీర్ఘకాలంగా నిలిచిపోయాయని ఆయనచెప్పాడు.

తెలుగుగంగపై రాష్ట్రాల మధ్య వివాదాన్ని తొలగించటానికి కేంద్రం ఎట్టి చర్యలనూ చేయటం లేదని ఆయన విమర్శించాడు. 1978 లో కేంద్రానికి సమర్పించింది. తిరిగి 1986లో అందజేసిన రూ. 1280 కోట్ల పోలవరం ప్రాజెక్టుకు [illegible] ఆమోదం లభించలేదని. ఆ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు నిధులు [illegible] అవకాశం వున్నా కేంద్రం [illegible] యత్నించలేదని శ్రీ ఉపేంద్ర చెప్పాడు.

ఇత్యంతల్లి ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు కోరిన సంయుక్త నియంత్రణ సంస్థ స్థాపన వంటి చిన్నవిషయం కూడా సంవత్సరాల తరబడి నిలిచిపోయిందని ఆయన సమర్థించాడు.

ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా వంశధార ప్రాజెక్టు రెండో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా ముఖ్యమంత్రుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేయక పోవటం ఆంధ్రప్రదేశ్‌వల్ల కేంద్రం [illegible]

మూడుపుట్ల ఖర్చిత వైఖరికి విచారణ మని శ్రీ ఉపేంద్ర అన్నాడు.

"ఎల్లోఆర్డినెన్స్"నుఅరికట్టడానికి తమ పార్టీ [illegible] అన్నాడు. [illegible] తమంతి కామగా నియంత్రణ విధానాలను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని శ్రీ ఉపేంద్ర తెలిపాడు.

రాష్ట్ర పోలీసులు పొరపాట్లకు ఉల్లంఘించడం పొరపాట్లకు సంఘాలపై దాడిచేయడంవల్ల జనతాపార్టీ జాతీయ మండలి విమర్శించడాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెసేతర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్మానించే ముందు వాడు ముఖ్యమంత్రితో సంప్రదించే మర్యాదను పాటించి వుండవలసినదని ఆయన అన్నాడు.

రాష్ట్ర కాసనసభలో అవిశ్వాసతీర్మానం [illegible] కాంగ్రెసు (ఐ) సభ్యులు సక్రమంగా వ్యవహరించేలా చూడమని తాను ప్రధానికి లేఖవ్రాశానని ఆయన తెలిపాడు.

రాష్ట్రంలో రూ. 860 కోట్ల మేరకు పంటనష్టం కలిగిన కేంద్రం యింత వరకూ అధ్యయన బృందాన్ని నియమించక పోవటం గురించి కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ బూటాసింగ్‌తో చర్చించినట్లు ఆయన వెల్లడించాడు. మూడు నాలుగు రోజులలో బృందాన్ని పంపుతామని ఆయన చెప్పినట్లు శ్రీ ఉపేంద్ర వెల్లడించాడు, బృందాన్ని పంపకపోవటం ఎవరికిదవ్వాక్షి తీరుకు నిదర్శనమని ఉల్లంఘించడమే కాగలదని ఆయన అన్నాడు.

రాష్ట్రంలో వివిధ రంగాలలో పరిశ్రమల స్థాపనకు పెట్టుకున్న 28 దరఖాస్తులలో ఒక్కదానికి కూడా అదేశాలు వెలువడలేదని ఆయన విమర్శించాడు. రాష్ట్రంలో 16 లక్షల బేళ్ల ప్రత్తి వంగగా భారత ప్రత్తి కార్పొరేషను కేవలం 1.2 లక్షల బేళ్లనే కొనుగోలు చేయటంపట్ల శ్రీ ఉపేంద్ర విరసన ప్రకటించాడు.

మళ్లీ ఆరు రోజుల వారం?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 17 :

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో మరల ఆదురోజుల వారాన్ని పునరుద్ధరించే విషయం తీవ్ర ఆలోచనలోవున్నట్లు తెలుస్తోంది. ఐదురోజుల వారాన్ని ప్రవేశ పెట్టడంవల్ల ఉద్యోగుల సామర్థ్యం పెరుగగలదని ప్రభుత్వం ఆశించింది కాని ఆ ఆశ పూర్తిగా నిరాశ అయింది.

వారానికి అయిదు పనిదినాలు ప్రవేశపెడితే ఉద్యోగులు ఇంటి పనులను చక్కబెట్టుకోవడానికి తగిన సమయం లభిస్తుంది కనుక మరింత ఉత్సాహంతోను, సామర్థ్యంతోను పనిచేయగలరని ప్రభుత్వం భావించింది. దీనివల్ల పెట్రోలును విద్యుచ్ఛక్తిని పొదుపు చేయవచ్చునని కూడా అనుకున్నారు.

ఐదురోజుల వారం ప్రారంభించి మూడు నెలలు గడిచినా, ఉద్యోగుల పని తీరులో ఎంతమాత్రం మార్పురాలేదు, పోనీ ఇందనం పొదుపయినా నామమాత్రంగానే ఉంది.

అయిదు రోజుల వారంవల్ల ప్రజలకు మరి ఇబ్బందులు కలుగుతోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారిభారత ప్రత్యేకించి చెప్పుకోవలసిందే.

ఐదు రోజుల వారం ప్రవేశపెట్టడం వల్ల ఉద్యోగులకు సంవత్సరంలో మరో 52 శెలవు దినాలు లభించడం మినహా ఎవరికీ ఎలాంటి మేలూ జరగడంలేదన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు కనిపిస్తోంది. ఉద్యోగులు వేళకు ఆఫీసులకు రావడం గాని, టైం అయ్యేవరకు ఉండడంగాని జరగడంలేదు. ఈ అయిదు రోజులవారం సీనియర్ అధికారులలో బాగా మందికి యిష్టంలేదు. ముఖ్యమైన పనులకు వాడుఏరోజయినాహాజరుకావలసిందే చిన్న ఉద్యోగులకు సంబంధించి వాడు చెప్పేకొన్ని విషయాలు అసక్తికరంగా ఉంటున్నాయి. సాధారణంగా ఎఉద్యోగి అయినా (కొద్దిమందిని మినహాయిస్తే) పని వేళలో నగం సమయాన్ని తన ఆఫీసు దర్శ నిర్వహణకునియోగిస్తే, ఏ రోజు పనిని అరోజే పూర్తి చేయవచ్చునని. మన వారికి ఆమాత్రం కూడా కుదరడం లేదనీ కొందరు అన్నారు. "ఇక్రిసాట్" వంటి అయిదు రోజులవారం ఉన్న అఫీసులలో ఉద్యోగులు ఉదయం 9 నుంచి సాయంకాలం 6.30 వరకు తల ఎత్తకుండా పనిచేస్తారని, పని లేకపోయినా సీటు నుంచి కదిలే వీలు లేదనీ, అలాంటి వాతావరణం పరిస్థితి మన కార్యాలయాలలో లేదనీ వాడు అన్నాడు. అయిదురోజుల వారంలో ఆదురోజులపని జరగాలని ప్రభుత్వం పనివేళలను మరోగంట పెంచిందెగాని అసలు ఎన్నడైనా పని ఒక మాదిరిగానే సాగుతోందని అంటున్నాడు. దీని వల్ల ఆదురోజులు పనిచేస్తున్న విద్యా సంస్థలలోని ఉద్యోగస్తులు తమకు కూడా ఐదురోజులవారం పెట్టాలనికోరుతున్నారు. ఐదు రోజులవారంలో పని ఎలాఉన్నా ప్రభుత్వసెలవు దినాల సంఖ్య ఏ మీ తగ్గలేదు.

ఐదురోజులవారం వల్ల ఉద్యోగం వైఖరిలో ఎలాంటి మార్పు రానందున ఈ "ప్రయోగానికి" స్వస్తి చెప్పవలసిన ఈ పరిస్థితి ఏర్పడుతోందని ప్రభుత్వ వర్గాలవారు అంటున్నారు.

టెర్రరిజంపై కామన్వెల్త్ మంత్రుల సంఘం

నాసావు, బహామాస్, అక్టోబరు 17

దేశాల సార్వభౌమాధికారానికి ప్రమాదంగా తయారైన అంతర్జాతీయ తీవ్రవాదాన్ని రూపుమాపే ప్రపంచ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవసరంపై ప్రకటన తయారు చేయాలని భారత ప్రధాని సూచించాడు. ఆ మేరకు విదేశాంగ మంత్రులతో కాత్కాలిక సంఘాన్ని కామన్వెల్త్ అధినాయక సమావేశం ఏర్పాటు చేసింది.

జియా చర్యల చెల్లుబాటు బిల్లు ఆమోదం

ఇస్లామాబాద్, అక్టోబరు 17

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ జనరల్ జియా చర్యల చెల్లుబాటు బిల్లును ఆమోదించింది. దీనివల్ల ఆయన అధికారంలోకి వచ్చినప్పటినుండి చేసిన చర్యలకు రాజ్యాంగరక్షణ కలిగింది.

ఇది దుర్భిక్ష ప్రాంతంలా వుందే 7 ఒక్కరూ భిక్షం వెయ్యటం లేదు!



లండన్ మేయర్ ఏర్పాటు చేసిన సత్కార సభలో ప్రసంగిస్తున్న ప్రధాని రాజీవ్

దక్షిణాఫ్రికాలో రక్తపాత విప్లవం: కామన్‌వెల్త్ అగ్రనాయకుల హెచ్చరిక

నసావు,(బహామాస్) అక్టోబరు 17 :

దక్షిణాఫ్రికాలో జాత్యహంకార ప్రభుత్వాన్ని అంతమొందించడానికి అనుగుణమైన నిర్ణయం గైకొనాలని కామన్‌వెల్త్ దేశాల నాయకులు పిలుపు ఇచ్చారు. దక్షిణాఫ్రికాలో అధిక సంఖ్యాకులైన నల్లజాతి ప్రజల పట్ల దమనవిధానం ఇలాగే కొనసాగితే హింసాయుత విప్లవం తప్పదని వీరు హెచ్చరించారు.

బుధవారంనాడు కామన్‌వెల్త్ అగ్రనాయక సమావేశం ప్రారంభ దినాన ప్రసంగించిన నాయకులలోఎక్కువ మంది ఆర్థిక ఆంక్షలవంటి చర్యల ద్వారా జాతివివక్ష వ్యతిరేక శక్తులకు బలం చేకూర్చడం అవసరమని చెప్పారు.

ప్రపంచంలో ఇరవైప్రాంతాల్లోమానవ హక్కులకోసం వాదించేవాడు జాతి వివక్షతా శక్తులతో కుమ్మక్కవుతున్నందుకు భారతప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ విచారం వెలిబుచ్చారు.

కామన్‌వెల్త్ ముందున్న అత్యంత ప్రధాన సమస్యలలో దక్షిణాఫ్రికా ఒకటని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ రాబర్ట్‌హాకే అన్నాడు. జాతి వివక్షవిధాన వ్యతిరేక శక్తులను బలపరచాలని, ఇందుకుగాను మరింత సమర్థవంతమైన ఆర్థిక ఆంక్షలు విధించడానికి సిద్ధంకావాలని ఆయన కోరాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని తొంగ దీయగల బలంవున్నదేశాలు ఆర్థిక ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తున్నందుకు మలేషియా ప్రధాని డా॥ మహాతిర్ మహమ్మద్ విచారం వెలిబుచ్చారు.

దక్షిణాఫ్రికాపై ఆంక్షలను బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్‌థాచర్ వ్యతిరేకిస్తున్నారు. ఆదేశంలో బ్రిటన్‌కు 1400 కోట్ల డాలర్ల పెట్టుబడులు ఉన్నాయి. వ్యాపారంకూడా ఇరుదేశాల మధ్య జోరుగా సాగుతున్నది. ఆర్థిక ఆంక్షలవల్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన విధానాలను మార్చుకోదని బ్రిటన్ భావిస్తున్నది. మిగిలిన దేశాలు ఈ వాదనను తీవ్రంగా ఖండిస్తున్నాయి.

కామన్‌వెల్త్ అగ్రనాయకులకు అతిథ్యం ఇస్తున్న "బహామాస్" ప్రధాని సర్ లైడెన్ పిండ్లింగ్ తమ ప్రారంభ ప్రసంగంలో, జాతి వివక్షతకు తాము వ్యతిరేకులమని కామన్‌వెల్త్ విస్పష్టంగా ప్రకటించడంతో పాటు. దక్షిణాఫ్రికా ప్రభుత్వ వైఖరికి గట్టి చర్యలు గైకొనాలని కోరారు. లేని పక్షంలో దక్షిణాఫ్రికాలో హింసాయుత విప్లవం తప్పదని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలు కోరుతూ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ చేసిన తీర్మానానికి అనుగుణంగా కామన్‌వెల్త్ దేశాలు ఉమ్మడిగా నిర్ణయం ద్వారా నిర్ణయం గైకొనాలని తంజాన్యే నాయకుడు సర్ రాబర్ట్ ముగాబే విజ్ఞప్తి చేశాడు.

ప్రారంభ సమావేశంలో ప్రసంగించిన నాయకులు పంపిన్న దేశాలు అనుసరిస్తున్న వాణిజ్య ఆంక్షల వల్లకూడు ఆందోళన వెలిబుచ్చాయి.

భారత పూర్వప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి కామన్‌వెల్త్ ప్రారంభ సమావేశంలో పాల్గొనే నాయకులు నివాళి పూర్వకమైన విశాకుల అర్పించారు. 1983 నం.లో న్యూఢిల్లీ కామన్‌వెల్త్ సమావేశంలో పాల్గొన్నారు. బహామాస్ ప్రధానమంత్రి లైడెన్ పిండ్లింగ్, శ్రీమతి గాంధీ ధైర్యం, సజ్జనత, ఉదార్త వ్యక్తిత్వం తన మనసుకు హత్తుకు పోయిందని అన్నారు. ఆమె మరణంతర్వాత ఒక శాంతి దూతను ప్రపంచం కోల్పోయిందని ఆయన అన్నారు.

కెనడా ప్రధాని శ్రీ బ్రియాన్ మల్రోనీ తమ ప్రసంగంలో శ్రీమతి గాంధీకి శ్రీ రాజీవ్‌గాంధీకి తగిన వారసుడని ప్రశంసించారు.

తన తల్లి గురించి ప్రస్తావించిన నాయకులకు శ్రీ రాజీవ్‌గాంధీ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీమతి ఇందిరాగాంధీ, గయాన అధ్యక్షుడు శ్రీ బర్నహామ్, బార్బడోస్ నాయకుడు శ్రీ టామ్ అడిమ్స్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ కామన్‌వెల్త్ సమావేశం ఒక్క నిమిషంమౌనం పాటించింది.

ప్రధాన కేసులు కోర్టు

ఛార్జీలు దాఖలు

[illegible] అక్టోబర్ 17 :

[illegible] సంబంధించి 91మంది [illegible] మీద అదనపు [illegible] న్యాయస్థానంలో [illegible] చేసినట్లు [illegible] ఐ.జి.పి. [illegible] తెలిపాడు. ఈ 91మందిలో 70మంది [illegible] నిర్వహించిన తప్పట [illegible]

ప్లాన్ కేటరాకౌట్

[illegible] అక్టోబరు 17:

[illegible] లిమిటెడ్ [illegible] ఎమిషనరు, [illegible] సంబంధించి [illegible] ప్రత్యేకాక్షిక [illegible] ప్రక

ముందే చెప్పాం- ఎన్.టి.ఆర్. ఏంటేనా?

హైదరాబాద్ అక్టోబర్ 17 :

రిటైరైన ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సుప్రీంకోర్టు తుదితీర్పునిచ్చాక, తిరిగి ప్రభుత్వం కోర్టుకు అప్పీలు చేయడమే పొరపాటని కమ్యూనిస్టు, భారతీయ జనతాపార్టీల నాయకులు విమర్శించారు.

రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులోదాఖలు చేసిన సివిల్ మిసిలేనియస్ దరఖాస్తును కొట్టి వేసిన ఉదంతంపై శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు వ్యాఖ్యానిస్తూ, దీనివల్ల ప్రభుత్వం సుప్రీంకోర్టుచే ఒకసారి చివాట్లుతిని మరోసారి గూడాచివాట్లు తిన్నట్లు అయిందన్నాడు,

ఇలాంటి తీర్పు వస్తుందని తాను ముందే అనుకొన్నానని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక దానిని అమలు చేయడమే మంచిదనీ, తిరిగి కోర్టుకు పోవడం అవసరమని తమ పార్టీ పక్షాన ముఖ్యమంత్రికి సలహా ఇచ్చామని ఆయన తెలిపాడు.

ఉద్యోగులకు ఎంత చెల్లించవలసి వస్తుంది, బలహీనవర్గాల సంక్షేమ పథకాల అమలువివరాలను పేర్కొంటూ ప్రభుత్వం రెవ్యూపిటిషన

కోటి రూకల పోర్జరీ డి.జి. నిందితుల అరెస్ట్

హైదరాబాద్, అక్టోబరు 17:
విశాఖపట్నం ఒకటవ టౌను పోలీసు స్టేషన్‌లో నమోదైన ఒక పోర్జరీ కేసుకు సంబంధించి రాష్ట్ర సి. బి. సి. ఐ. డి. పోలీసు బ్యాంచ్ మొకటి ఎర్రాకుళం, కోయంబత్తూరులలో నిందితులను అరెస్టు చేసింది. నందకుమార్, కృష్ణకుమార్, యూసఫ్, మంగళన్‌లను ఎర్రాకుళంలో మరొక ముఖ్యనిందితుడు చంద్రశేఖరన్‌ను కోయంబత్తూరులో అరెస్టు చేశారు. ఆగస్టు 22వ తేదీన విశాఖపట్నంలో జరిగిన ఎక్సైజ్ వేలంలో కేరళ బ్యాంకు పాల్గొంటూ కోటి రూపాయలకు డిమాండ్ డ్రాఫ్టును ఇవ్వగా అది పోర్జరీ దని తేలింది. అదే బ్యాంకు ఆ తర్వాత 72 లక్షల 60 వేలకు ఒక చెక్కును జారీచేయగా అది బ్యాంకునుంచి తిరిగి వచ్చింది. జిల్లా కలెక్టర్ పిర్యాదుపై పోలీసులు కేసు నమోదుచేసుకున్నారు.



రెవెన్యూ డివిజనల్ అధికారి, కడప

భూ సంపాదన చట్టము 1, 1894 సెక్షన్ 4 (1) నోటిఫికేషనులోని సారాంశము యొక్క

ప్రకటన

రెవ. బి. 4038/93 తేది: 2-10-1985

యిందు మూలముగా గాలివీడు రెవెన్యూ మండలము అరవీడు మరియు గాలివీడు గ్రామ నివాసులకు మరియు యీ నోటిఫికేషనుకు సంబంధించిన యావన్మందికి తెలియ జేయడమేమనగా అరవీడు మరియు గాలివీడు గ్రామం పొలంలోని యీ దిగువ షెడ్యూలులో కనబరిచిన సర్వే నెంబర్లు వారి కెదురుగా తెలుపబడిన విస్తీర్ణములను ప్రభుత్వము వారు ఇరిగేషన్ ఇలాకయము కాల్వలకు గాను, సేకరించదలచి తమ పుత్తడ్డు జి.వో.ఆర్.టి. నెం. 394 (టి.ఆర్ & బి) డిపార్టుమెంటు తేది 4-5-85 లో భూ సంపాదన చట్టము సెక్షన్ 4 (1) నోటిఫికేషను మంజూరు చేస్తూ తదుపరి రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని, వారి నిబ్బందిని పని వారిని సెక్షను 4 (2) క్రింద నమోదు కావలిన అధికారములో అమలు చేయుటకు నియమించి యున్నారు. మరియు సెక్షను 3 (సి) క్రింద కడప రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని సెక్షన్ 5 (ఎ) లోని విధులను నిర్వర్తించుటకు కలెక్టరుగా నియమించియున్నారని మరియు షెడ్యూలు దాఖలా భూముల సేకరణ అత్యవసరముగా గుర్తింపబడినందున, సెక్షను 17 సబ్ సెక్షను 4 క్రింద సెక్షను 5 (ఎ) లోని అంశములను యీ భూముల సేకరణ విషయంలో నర్తింపబడ నవసరము లేదని ఉత్తర్వులు జారీ చేసి యున్నామని తెలపడమైనది.

షెడ్యూలు

గాలివీడు రెవెన్యూ మండలము, కడప జిల్లా — అరవీడు మరియు గాలివీడు గ్రామములు

సర్వే నెంబరు	పట్టాదార్ల పేర్లు (సర్వశ్రీ)	అనుభవదార్ల పేర్లు (సర్వశ్రీ)	విస్తీర్ణము
	అరవీడు గ్రామం		
488/7బి	మియాదస్తూ సాబ్	కొండారెడ్డి భాషా తండ్రి	0-07
7ఇ	"	పీరాసాబ్	0-27
488/8బి	మియాసన్నె సాబ్	"	0-07
/9బి	"	"	0-04
488/10బి	"	లాలు మహబూబ్ వలీప్	0-05
488/11బి	మియాదస్తూ సాబ్	కొండారెడ్డి భాషా	0-03
488/12బి	మియా సన్నెసాబ్	షరాయి సాహెబ్ పీర్	0-85
491/2	బి. పంజీవయ్య	బి. రామన్న	0-69
493/1బి	"	షేక్ దస్తగిరి సాబ్	0-04
493/2బి	శ్రీమతి దాకల మంగమ్మ	శ్రీమతి దాకల మంగమ్మ భర్త శేషయ్య	0-10
495/2	మసలాని వకీలా రెడ్డి	మసలాని వకీలా రెడ్డి	0-69
497/2	రోళ్ల గంగిరెడ్డి	శ్రీమతి కూర్మయ్య గారి చిన్నక్క భర్త గంగిరెడ్డి	0-59
499/1బి	గుమ్మా గంగిరెడ్డి	శ్రీమతి మసలాని గంగిరెడ్డి	0-28
499/2సి	గడ్డము గంగిరెడ్డి	-డిటో-	0-54
499/3సి	ఫుల్రా పుత్తన్న	గడ్డము చిన్న గంగిరెడ్డి	0-16
499/4సి	గడ్డం గంగిరెడ్డి	గడ్డం సుబ్బిరెడ్డి తండ్రి గంగిరెడ్డి	0-30
499/6సి	గుమ్మా గంగిరెడ్డి	మసలాని గంగిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	0-25
500/1బి	మసలాని పక్కీరా రెడ్డి	పి. వెంకట రమణా రెడ్డి	0-17
500/2సి	"	-డిటో-	0-20
565/1ఎ	వప్పి సుబ్బారెడ్డి	సుబ్బారెడ్డి తండ్రి పుల్లారెడ్డి	0-06
566/1బి	ఎ మునెప్ప	షేక్ గౌస్ పీర్	0-94
567/3ఇ	షేక్ మహమ్మద్‌సాబ్	షేక్ గౌస్ పీర్ తండ్రి మహమ్మద్ సాబ్	0-20
			4-85
	గాలివీడు గ్రామము		
1466/2	వెలిదిండ్ల రోశప్ప	వెలిదిండ్ల వరదరాజులు	0-94
1461/2	ఖమ్మర బందలూరు పెద్దన్న	పి. వెంకట రమణారెడ్డి	0-44
1462/1బి	ఎల్లా రెడ్డివెంకటరమణారెడ్డి	పి. రామచంద్రరాజు	0-59
1463/2	తుమ్మ గిండల గంగన్న	బొమ్మిశెట్టి చిన్నన్న	0-37
1488/బి2	కె. పీతారామయ్య	కె. సుబ్రమణ్యం	0-79
1489/బి1బి	బొమ్మిశెట్టి గంగులు	బొమ్మిశెట్టి గంగులు	0-20
1489/బి3/	3బి. దాసరి సుబ్బయ్య	బి. రామకృష్ణారెడ్డి	0-42
1547ఎ/2బి	బొక్కా గంగన్న	1. జి. లక్ష్మయ్య 2. జి. వెంకట రమణారెడ్డి	0-74
1577/బి2	యం. నాగయ్య	యం. బాగయ్య	0-82
1578/2	ముడిశెట్టి రెడ్డెన్న	యం. వెంకట లక్ష్మమ్మ భర్త రెడ్డెన్న	0-69
1586/2	బండి వెంకటాచారి	బి. సూర్యనారాయణ	1-51
1636/2	ఖమ్మర పెద్దన్న	ఖమ్మర రామన్న	0-30
1637/2	పి. అదిరాజు	పి. చెంగల్రాజు	0-59
			6-50

భూ సంపాదన చేయు అధికారి
మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు,
కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉద్యోగ ప్రకటన

ఆర్. సి. నెం. ఎ/200/85 తేది. 6-10-85

కర్నూలు జిల్లా యందుగల వెనుకబడిన తరగతుల వారి సమూహములో ఈ క్రింద తనవరలిన ఖాళీని భర్తీచేయుటకు అర్హతగల కర్నూలు జిల్లాకు చెందిన అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరడమైనది. అభ్యర్థి నియామకం జరిగే నాటికి 18 సంవత్సరములు తక్కువ కాకుండ, 34 సంవత్సరములు మించకుండా వుండాలి. వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు 5 సంవత్సరముల వరకు వయస్సు సడలింపు వుండును. అభ్యర్థులు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలో తమ పేర్లు నమోదు చేసికొనియుండవలెను. ఈ ఉద్యోగమునకు పురుషులు మాత్రమే అర్హులు.

ఉద్యోగము యొక్క వివరములు	ఖాళీ సంఖ్య	విద్యా మరియు ఇతర అర్హతలు
పంపకణతర్త (వార్డన్)	బి.సి. ఎ-1	1) ఇంటర్మీడియేట్ నందు పాస్ అయి వుండవలెను. 2) టీచర్ ట్రెయినింగ్ ఉత్తీర్ణత (టి. టి. సి.) యస్, జి. బి. టి.

దరఖాస్తులను తెల్ల కాగితముపై స్వంత దస్తూరితో 1) తమ పేరు 2) తండ్రి పేరు 3) పూర్తి చిరునామా 4) విద్యార్హతలు 5) కులము/గ్రూపు 6) పుట్టిన తేదీ మరియు వయస్సు 7) నివాస స్థలము, తాలూకా, జిల్లా తెలుపుతూ కులము, వయస్సు విద్యార్హతలు మరియు పూర్వానుభవము తెలుపు సర్టిఫికేటు యొక్క నకళ్ళను మాత్రమే తమ దరఖాస్తులో జతపరచి 25-10-85 వ తేదీ లోపుగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి (వెనుకబడిన తరగతుల సంక్షేమము) ఇందిరా గాంధి నగర్ కర్నూలుకు పంపవలయును.

(సం) కలెక్టరు తరపున
కర్నూలు

DIPR No. 2998/Ad I/02/85

కలువబాల

నవనవనీతా పక్షపత్రిక
అక్టోబరు 16-31 సంచిక
దసరా సంచిక వెలువడింది!

ముఖచిత్రం:
బెజవాడ కనకదుర్గ;
సుమలత

కథలు:
సంసార సుప్రభాతం
ప్రయాణంలో ప్రమాదం
దారి

సీరియల్‌లు:
స్వర్గం చేజారిందా?
ఈ జీవితాలకు ముగింపు ఏమిటి?

★ నుదిటిపై నాలెం (బొట్టుకి బదులు)
★ దుర్గామాత అవతారమా సరస్వతీదేవి
దసరాపండుగ ప్రత్యేక వ్యాసం
★ అమెరికాలో మనడాక్టర్ల అవసరం
(యింటర్ వ్యూ)
★ అరబ్‌దేశాల్లో పెళ్ళిళ్లకు ఖుబాలు
వివాహ సమస్య: వింతలు విశేషాలు.
★ గోడాలయితే చంపాలా?(మహిళావికాసాన్ని సవాలుచేస్తున్న ప్రశ్న)
★ ప్రేమికులారా చావండి!(ఎందుకు? ఎక్కడ?)

ఇంకా కవితలు, ఫిలింతార ఛాయ, బొమ్మలకథ, పాకశాస్త్రం, చేతిపనులు, రాశిఫలం, మొదలయిన ఎన్నో ఆకర్షణలు...

ఐ.ఆర్.డి.పి. సహాయం హెచ్చింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 17:
ఏడవ ప్రణాళికలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమానికి సరికొత్త ఊపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించి ఇందుకనుగుణంగా సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (ఐ.ఆర్.డి.పి.) క్రింద ఒక్కొక్క కుటుంబానికి చేసే కనీస సహాయాన్ని రూ. 8 వేల నుంచి రూ. 6వేలకు పెంచింది. అయితే షెడ్యూల్డ్ తరగతులకు గిరిజనుల కుటుంబాలకు యిచ్చే సహాయాన్ని రూ. 6 వేల నుంచి రూ. 8 వేలకు పెంచారు.

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ చందూలాల్ చంద్రాకర్ పత్రికల వారితో మాట్లాడుతూ, పేద కుటుంబాలకు యిచ్చే పరిమితిని నెలకు రూ. 800 నుంచి రూ. 500 హెచ్చించినట్లు తెలిపారు.

71-78 లో గ్రామాలలో దారిద్ర్యరేఖ క్రింద 51.3శాతంమందిఉండగా 83-84లో అది 40 శాతం అయిందనీ, ఇందుకు ఐ.ఆర్.డి.పి. భూములు లేని వారికి ఉపాధి పథకాలు కారణమనీ మంత్రి పేర్కొన్నారు. వచ్చే బడ్జెట్‌లో ఈ సంఖ్యను పది శాతానికి తగ్గించేవిధంగా యీ కార్యక్రమాలను పటిష్టం చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

ఎదారి అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా కేంద్ర సహాయ పథకంగా మార్చనున్నట్లు కూడా ఆయన చెప్పారు.

అంతరాలిల్లలు అధికంగా ఉన్న కారణంగా, జాతీయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమం [ఎన్. ఆర్. ఇ. పి.] క్రింద పంచేటికి ఈ ఏడాది పది లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అదనంగా కేటాయించినట్లు ఆయన చెప్పారు.

ఈ పథకాన్ని రాష్ట్రాలు అమలుచేస్తున్నాయనీ, దీనికింద స్త్రీకి మూడు కిలోల వరకు ఆహార ధాన్యాలు యివ్వవచ్చు నని అన్నారు.

ఆరవ ప్రణాళికలో డి.ఆర్.డి.పి. క్రింద 160 లక్షల కుటుంబాలకు సహాయం జరిగిందనీ, వీరిలో అరవై లక్షలమంది షెడ్యూల్డు తరగతుల, గిరిజనులనీ చెప్పారు. ధనరూపేణా చూస్తే, రూ. 1600 కోట్లు లక్ష్యం కాగా రూ. 1462కోట్లుసహాయక్రింద ఖర్చయిందనీ, దుణాలక్రింద రూ. 8 వేల కోట్ల లక్ష్యానికి రూ. 8100 కోట్లు ఇచ్చారనీ అన్నారు. ఆరవ ప్రణాళికలో అదనంగా 177.5 కోట్లు పని దినాలకు ఉపాధి కల్పించారన్నారు.

ఐ.ఆర్.డి.పి. కింద ఈఏడాది 40 లక్షల మందికి సహాయం చేయాలని నిశ్చయించారు, వివిధ రాష్ట్రాలకు రూ. 101 కోట్లు మొత్తాన్ని విడుదలచేసారు.

ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు

(1వ పేజీ తరువాయి)

నిర్మూలన పథకం కింద ముఖ్యమంత్రి అల్వీన్ కంపెనీ మూడు ట్రాక్టర్ వాహనాలను ముగ్గురికి అందజేశారు. ప్రభుత్వ అనుమతి ఎయిర్ కండిషనింగుకు ప్రసూతి వార్డులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ రు లక్ష28 వేలతో రక్తనిధిని ప్రారంభించారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు నిన్న రాత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దర్శనం కాలువకు అదనంగా రూ. 75 లక్షలు మంజూరు చేశామన్నారు తుంగభద్ర జలాలను అనంతపురం జిల్లాకు మళ్ళించేందుకు కృషి జరుగుతోందన్నారు.

కృష్ణాజలాలను కె.సి. కెనాలకు మళ్ళించి మైలవరం డాంకు తరలించగలమన్నారు. పశువుల మేతకోసం రు 88 కోట్లు ఖర్చుచేస్తున్నామని చెబుతూనిధులు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. నెలకు రెండుసార్లు జిల్లాప్రణాళికాబోర్డును సమావేశపరచి జిల్లా సమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం కల్పించగలమన్నారు.

యుఎన్‌ఐ విలేకరి ప్రశ్నకు సమాధానంగా ప్రెస్సునిబంధనలకు లోబడి పనిచేయాల్సిన అవసరం తమకుంటుందని ప్రముఖులను కిందనరచే రాతలను ఆరికట్టేందుకు ఏంచెయ్యాలో చెప్పాల్సిందిగా ముఖ్యమంత్రి విలేఖరులను ప్రశ్నించారు. విలేఖరులకు బస్సు పాసులు, అక్రిడేషన్ కార్డుల విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు. తడువల్ల పండదెబ్బతిన్న ప్రాంతాలకు అదనంగా 600 టన్నుల పప్పుధి నియ్యం తరలించామన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జనం పెద్ద ఎత్తున గుమిగూడిన చోట్ల పోలీసులు లాఠీలు ఝుళిపిస్తూ వారిని వెనక్కు తరిమారు. ఆయన పర్యటించిన ప్రాంతాలలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు కొన్ని చోట్ల పత్రికా విలేఖరులకు కూడా ఆటంకాలు కల్పించారు.

హిందూపురంలో సి. పి. ఐ. ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రాక సందర్భంగా ధర్నా నిర్వహించారు. ధర్నా పరంలో యిట్లు కాలిపోయినవారు ముఖ్యమంత్రి తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని "పి.ఎం. డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వారికి పట్టాలు ఇవ్వగలమని చెప్పి శాంతింప జేశారు. (సం)

ఎస్. వి. యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా సుబ్బరాజు

తిరుపతి, అక్టోబరు 17:
శ్రీ సుబ్బరాజును శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగా నియమించాలని యూనివర్శిటీ సిండికేట్ చేసిన సూచనను విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎన్. రెడ్డి అంగీకరించారు. దీనితో సిండికేట్‌కు అయనకు మధ్య రెండు నెలలుగా సాగుతున్న ఘర్షణ తొలగిపోయింది.

ఇంతకు ముందు ప్రస్తుత రిజిస్ట్రారు డా. కె. అంజనప్ప స్థానే శ్రీ సుబ్బరాజును నియమించాలన్న సిండికేట్ సూచనను శ్రీ రెడ్డి తిరస్కరించారు.

అసలు శ్రీ జి. ఎన్. రెడ్డిని విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియమించడం రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం లేదు. అయితే అప్పటి రాష్ట్ర గవర్నరు శ్రీ రామ్‌పాల్ ప్రభుత్వ అభిప్రాయాన్ని కాదని ఆయనను విశ్వ విద్యాలయం వైస్‌చాన్సలర్ హోదాలో ఉపాధ్యక్షుడుగా నియమించారు.

ఇది ఇలా జరగడంతో విశ్వ విద్యాలయంపై తన అదుపు పెంచుకోడానికి సిండికేట్ ప్రయత్నము ఎన్నుకోడానికి బదులు ఎంపిక చేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇందుకు విశ్వ విద్యాలయ చట్టాన్ని సవరించింది.

రెండు నెలల క్రితం తూనామి వేణుగోపాల్ సభ్యులు సిండికేట్ బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వారికి, ఉపాధ్యక్షుడికి మధ్య ప్రభుత్వాన్ని యుద్ధం అరంభమై అభిప్రాయబేధాలకు సమావేశాలు తాయిదా వేయడాలకు దారితీసింది.

ఇప్పుడు శ్రీ సుబ్బరాజును విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగా నియమించడానికి శ్రీ రెడ్డి అంగీకరించడంతో ఈ తగాదా పరిష్కారమైంది. తిరుపతి విశ్వ విద్యాలయం తరఫున సుమారు కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇవ్వడంలో ఆరోపణలు ఎదుర్కొన్న శ్రీ జయదేవబెల్లిని డిప్యూటీ రిజిస్ట్రారుగా మార్చడానికి సిండికేట్ అంగీకరించింది.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఎయిర్ పోర్స్ స్టేషన్, హకీంపేట్, సికింద్రాబాద్‌వద్ద గల ఫ్లయిట్ క్యాడెట్ల మెస్‌నకు ప్రత్యేక మరామత్తులు, చేర్పులు మరియు మార్పులు చేయుటకై టెండర్ దారీ చేయుటకు పరిష్కృతమైన తిరగతి కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు గారిసన్ ఇంజనీర్ (ఎయిర్ పోర్స్) మేడ్ పోర్స్, సికింద్రాబాద్-500003 వారిచే కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 5.50 లక్షలు. దరావత్తు సొమ్ము రు. 9500 ఇతర వివరాలకై 16-10-85 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (1303) 85

ఆత్మకూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 143/85-A1 తేది: 10-10-85

కర్నూలు జిలా ఆత్మకూరు గ్రామ పంచాయతి యందు సుమారు 4-00 లక్షల రూపాయల మేరకు రోడ్లు, డ్రయిన్‌లు కల్వర్టులు వేయుటకు కార్య నిర్వాహణాధికారిచే 24-10-85 వ తేదిన రిజిష్టరు కంట్రాక్టర్లు మండి నాయంత్రము 4 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు హాజరు అయిన కంట్రాక్టర్ల వారి సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్లు రూ. 100/- 18 కు 5/- ప్రకారము చెల్లించి టెండరుకు రశీదు జతపరచవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళ లందు తెలుసుకొనవచ్చును.

కార్యనిర్వాహణాధికారి,
ఆత్మకూరు గ్రామ పంచాయితి.

కలెక్టరుచే భూసేకరణ ప్రకటన

మెమో నం. D 3/7933/84 తేది: 8 నవంబర్ 1984

గగన్‌మహాల్, దోమల్‌గూడా వద్దగల రోడ్‌ను వెడల్పు చేసేందుకై ప్రజోపయోగము నిమిత్తం ఈ దిగువ తెల్పి వున్న భూమి అవసరమై ఉన్నదని రెవిన్యూ డిపార్టుమెంట్ యొక్క G.O.Ms. No. 713 తేది 1982 ఎప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు గల్గి వున్న జిల్లా కలెక్టరు, హైదరాబాదు భావిస్తున్నారు. ఈ విషయమై ఇందుకు సంబంధించిన వారందరికి భూసేకరణ (సవరణ) చట్టం XXXVIII అఫ్ 1923చే సవరించబడిన భూసేకరణ చట్టం 1 అఫ్ 1894 లోని సెక్షన్ 4(1) యొక్క నిబంధనం ప్రకారం ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడుతున్నది. మరియు సదరు జిల్లా కలెక్టరు సదరు చట్టం లోని సెక్షన్ 4(4) ప్రకారం సంక్రమించిన అధికారాలు నిర్వర్తించుటకై అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మునిసిపల్ కార్పొరేషన్ అఫ్ హైదరాబాదును మరియు వారి సిబ్బందికి, పని వారికి ఇందుమూలముగా అధికారమివ్వడమైనది. ఇది అత్యంత అవసరమైన కార్యమైనందు వల్ల చట్టంలోని 5-ఏ సెక్షన్‌లోని ప్రొవిజన్లు దీనికి వర్తించవు చట్టంలోని 17 సెక్షన్ లోని సబ్-సెక్షన్ (4) క్రింద సదరు జిల్లా కలెక్టరు ఇందుమూలముగా తెలియజేస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: హైదరాబాదు తాలూకా: ముషీరాబాద్ గ్రామం: గగన్‌మహాల్ (గ్రామం)

శ్రీమతి గోపమ్మ (యజమాని మరియు అనుభవదారు) పేరు చెందిన గగన్‌మహాల్ TS No. 8/2 బ్లాకు నం. I. వార్డు నం. 55) వద్దగల P. No. J-2-385/2 నందు గల ఖాళీ స్థలం - (కాలం నం. 5 నందు సర్వే డివిజన్ యొక్క స్టేటుమెంటులో రిజిస్టర్డు హోల్డరు పేరును "అబాదీ"గా చూపబడింది. కాలం నం. 20 నందు ప్రస్తుత అనుభవదారు పేరును "గోపమ్మ, భర్త అని రెడ్డి బాలకృష్ణారెడ్డిగా చూపబడింది. 269 చ. అడుగులు లేదా 29-00 చ. గజములు.

గగన్‌మహాల్, దోమల్‌గూడా వద్ద రోడ్‌ను వెడల్పు చేసేందుకై ప్రజోపయోగము నిమిత్తము ఈ దిగువ తెల్పిన భూమి విస్తీర్ణం 29.88 చ.గ.లు గాని లేదా అంతకంటే ఎక్కువగా తక్కువగా గాని గల భూమి అవసరమైవున్నదని రెవిన్యూ డిపార్టుమెంటు యొక్క G.O.Ms. No. 713 తేది 1982 ఏప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు సంక్రమించి వున్న జిలా కలెక్టరు హైదరాబాద్ వారు భూసేకరణ చట్టములోని సెక్షన్ 6 క్రింద ఇందుమూలముగా తెలియజేస్తున్నారు. సదరు చట్టంలోని సెక్షన్లు 3 మరియు 7 క్రింద కలెక్టర్ విధులను నిర్వర్తించుటకు గాను అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మున్సిపల్ కార్పొరేషన్ అఫ్ హైదరాబాద్ వారిని నియమించారు మరియు సదరు భూమిని స్వాధీనపరచుకోడానికి వీరికి ఉత్తర్వులివ్వబడ్డాయి. చట్టంలోని సెక్షన్ 9(1) లో తెలియజేసిన విధంగా నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి 15 [illegible] రుతువు కాలం తీరిన పిదప సదరు భూమిని స్వాధీనపరచుకోవలసిన [illegible] కాలాలకు సబ్ సెక్షన్ (1) క్రింద తెలియజేసున్నారు. సదరు భూమి [illegible] ప్లాను అడిషనల్ డిప్యూటీ కలెక్టరు. భూసేకరణ (ఎం.సి.హెచ్) హైదరాబాదు వారి కార్యాలయంలో వుంచబడింది. దీనిని ఆఫీసు వేళలలో ఎప్పుడైనా సమీక్ష చేసుకోవచ్చును.

జిల్లా: హైదరాబాదు తాలూకా: ముషీరాబాద్ గ్రామం: గగన్‌మహాల్ గ్రామం
శ్రీమతి గోపమ్మ (యజమాని మరియు అనుభవదారు) పేరు చెందిన గగన్‌మహాల్ (TS. No. 8/2 బ్లాకు నం. I, వార్డు నం. 55) వద్దగల P. No. 1-2-385/2 నందు గల ఖాళీ స్థలం - (కాలం నం. 5 నందు సర్వే డివిజన్ యొక్క స్టేటుమెంటులో రిజిస్టర్డు హోల్డరు పేరును "అబాదీ"గా చూపబడింది. TSLK కాలం నం. 20 నందు ప్రస్తుత అనుభవదారు పేరును "గోపమ్మ భర్త అని రెడ్డి బాలకృష్ణారెడ్డిగా చూపబడింది. 269 చ. అడుగులు లేదా 29-88 చ. గజములు.

(సం) కలెక్టరు.
హైదరాబాదు జిల్లా

national prize competition

27th National Prize Competition for Literature for Neo-literates.
MANUSCRIPTS are invited from the authors for the competition in following languages: Assamese, Bengali, Gujarati, Hindi, Kannada, Kashmiri, Malayalam, Marathi, Oriya, Punjabi, Sindhi, Tamil, Telugu and Urdu.
The purpose of this Competition is to stipulate and encourage creative writers to prepare reading materials (suitably illustrated) for persons with limited reading abilities.
The manuscripts should be within 2000 - 3000 words legibly written in double space on one side of foolscap paper. The manuscript should invariably be submitted alongwith prescribed entry form.
PRIZES
About 40 prizes of Rs 1,000/- each will be awarded to the manuscripts adjudged best in the said languages.

Third National Prize Competition for Posters on Adult Edutation
POSTER DESIGN: are invited from the rtists for the above comptition with a small sloga' of promotional natur on Adult Education i the following language:
Assamese, Bengali, hdi, Kannada, Kashmiri, Malayalam, Marathi, Gujti, Punjabi, Oriya, Sini, Tamil, Telugu and U.
The purpose of the C. petition is to encou creative artists to pre motivational designs Adult Education P ramme.
The design should be in more than 2 colc and the size of the po should be 51cm x 76
PRIZES
1st prize-Rs. 5,000/-
2nd prize-Rs. 3,000/-
3rd prize-Rs. 2,000/-

Last date for recip (by hand or post) entries is 31st October, 15.

There is no entry fee. For entry forms and r write to the address given below enclosing-addressed envelope (24 cm × 10 cm) superscr (in English/Hindi). 27th National Prize Compe for Posters on Adult Education.

DIRECTOR
Directorate of Adult Educatir
Ministry of Education
Block No. 10, Jamnagar Ho
Shahjahan Road,
NEW DELHI-110011.

కలెక్టరుచే భూసేకరణ ప్రకటన

నెం. D 3/6504/84 తేది : 1984 ఆగస్టు 27

గగన్‌మహల్ రోడ్‌ను వెడల్పు చేసేందుకై ప్రజోపయోగ నిమిత్తం ఈ దిగువ తెల్పి వున్న భూమి అవసరమై వున్నదని రెవిన్యూ డిపార్టుమెంటు యొక్క G.O.Ms. No. 713 తేది 1982 ఏప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు పొందివున్న జిల్లా కలెక్టరు, హైదరాబాదు వారు నిర్ణయించినారు. ఈ విషయమై ఇందుకు సంబంధించిన వారందరికి భూసేకరణ (సవరణ) చట్టం XXXVIII ఆఫ్ 1923చే సవరించబడిన భూసేకరణ చట్టం 1 ఆఫ్ 1894 లోని సెక్షన్ 4(1) యొక్క నిబంధనల ప్రకారం ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడుతున్నది. మరియు సదరు జిల్లా కలెక్టరు సదరు చట్టంలోని 4(2) ప్రకారం సంక్రమించిన అధికారాలు నిర్వర్తించుటకై అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదును మరియు వారి సిబ్బందికి, పని వారికి ఇందుమూలముగా అధికారమివ్వడమైనది. ఇది అత్యంత అవసరమైన కార్యమైనందువల్ల చట్టంలోని 5-ఎ సెక్షన్‌లోని ప్రోవిజన్లు దీనికి వర్తించవని చట్టం లోని 17 సెక్షన్‌లోని సబ్ సెక్షన్ (4) క్రింద సదరు జిల్లా కలెక్టరు ఇందుమూలముగా తెలియ జేస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాదు తాలూకా : ముషీరాబాద్ గ్రామం : గగన్‌మహల్

చదోపాధ్యాయునకు చెందిన గగన్‌మహల్ వద్ద T.S. No. 11/2 వార్డు నం. 56, బ్లాకు నం. "Z" నందు) గల పి. నం. 1-2-377 నుండి 378 నందు గల ఖాళీ స్థలం. (కాలం నం. 5 నందు సబ్ డివిజన్ యొక్క స్టేటుమెంటు నందు రిజిస్టర్డ్ హోల్డర్ పేరును పెంటయ్య. తండ్రి గాలయ్యగా చూపబడింది. T.S.L.R. యొక్క కాలం నం. 20 నందు ప్రస్తుత అనుభవదారుని పేరు చదోపాధ్యాయ, తండ్రి ప్రమోద్‌నాథ్ చదోపాధ్యాయిగా చూపబడింది. 258 చ. అడుగులు లేదా 28.66 చ. గజములు.

గగన్‌మహల్ రోడ్డు వెడల్పు చేసేందుకై ప్రజోపయోగ నిమిత్తము ఈ దిగువ తెల్పిన భూమి విస్తీర్ణం 28.66 చ.గజాలు గాని లేదా అంతకంటే ఎక్కువగా తక్కువగాగాని గల భూమి అవసరమై వున్నదని రెవిన్యూ డిపార్టుమెంటు యొక్క G.O.Ms. No. 713 తేది 1982 ఏప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు సంక్రమించి వున్న జిల్లా కలెక్టర్ హైదరాబాద్ వారు భూసేకరణ చట్టం లోని సెక్షన్ 6 క్రింద ఇందు మూలముగా తెలియజేస్తున్నారు. సదరు చట్టంలోని సెక్షన్లు 3 మరియు 7 క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిని నియమించినారు మరియు సదరు భూమిని స్వాధీనపరచుకోవడానికి వీరికి ఉత్తర్వులివ్వబడ్డాయి. చట్టంలోని సెక్షన్ 9(1) లో తెలియజేసిన విధంగా నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి 15 రోజుల గడువు కాలం తీరిన పిదప సదరు భూమిని స్వాధీనపరచుకోవచ్చునని జిల్లా కలెక్టరు హైదరాబాద్ వారు చట్టంలోని సెక్షన్ 17 తాలూకు సబ్ సెక్షన్ (1) క్రింద తెలియజేస్తున్నారు. సదరు భూమి తాలూకు ప్లాను అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ (ఎం.సి.హెచ్) హైదరాబాదు, వారి కార్యాలయంలో వుంచబడింది. దీనిని ఆఫీసు వేళలలో ఎప్పుడైనను పరిశీలించుకోవచ్చును.

జిల్లా : హైదరాబాదు తాలూకా : ముషీరాబాద్ గ్రామం : గగన్‌మహల్

చదోపాధ్యాయునకు చెందిన గగన్‌మహల్ వద్ద (T.S.No. 11/2 వార్డు నం. 56, బ్లాకు నం. "11" న) గల పి. నం. 1-2-377 నుండి 378 నందు గల ఖాళీ స్థలం (కాలం నం. 5 నందు సబ్ డివిజన్ యొక్క స్టేటుమెంటు నందు రిజిస్టర్డ్ హోల్డరుగా పెంటయ్య తండ్రి గాలయ్యగా చూపబడింది. T.S.L.R. యొక్క కాలం నం. 20 నందు ప్రస్తుత అనుభవదారుని పేరు చదోపాధ్యాయ తండ్రి ప్రమోద్‌నాథ్ చదోపాధ్యాయిగా చూపబడింది. 258 చ. అడుగులు లేదా 28.66 చ. గజములు.

(సం) కలెక్టరు
హైదరాబాదు జిల్లా

కలెక్టరుచే భూసేకరణ ప్రకటన

నెం. D 3/655[illegible] తేది : 27 ఆగస్టు 1984

మఖ్దూమ్ హాల్ రోడ్‌ను వెడల్పు చేసేందుకై ప్రజోపయోగ నిమిత్తం ఈ దిగువ తెల్పి వున్న భూమి అవసరమై ఉన్నదని రెవిన్యూ డిపార్టుమెంటు యొక్క G.O.Ms. No. 713 తేది 1982 ఏప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు సంక్రమించి వున్న జిల్లా కలెక్టరు, హైదరాబాదు వారు నిర్ణయించినారు. ఈ విషయమై ఇందుకు సంబంధించిన వారందరికి భూసేకరణ (సవరణ) చట్టం X[illegible] ఆఫ్ 1923చే సవరించబడిన భూసేకరణ చట్టం 1 ఆఫ్ 189[illegible] 4(1) యొక్క నిబంధనల ప్రకారం ఇందుమూలముగా నో[illegible] ప్రకారం సంక్రమించిన అధికారాలు నిర్వ[illegible] సదరు చట్టం లోని [illegible]ప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మునిసిపల్ [illegible]రించుటకై అడిష[illegible] మరియు వారి సిబ్బందికి, పని వారికి ఇందు[illegible] కార్పొరేషన్ ఆఫ్ [illegible]ని, ఇది అత్యంత అవసరమైన కార్యమైనందు[illegible] మూలముగా అధి[illegible]న ప్రోవిజన్లు దీనికి వర్తించవని చట్టంలోని 17 [illegible] సెక్షన్ లోని సబ్ క్రింద సదరు జిల్లా కలెక్టరు ఇందుమూలముగా తెలియజేస్తున్నా[illegible]

షెడ్యూలు

[illegible] తాలూకా : ముషీరాబాద్ గ్రామం : గగన్‌మహల్

[illegible] ఈ భూమి ముషీరాబాద్ తాలూకా, గగన్‌మహల్ [illegible] (టి. ఎస్. నం. 18/3 వార్డు నంబర్ 60, బ్లాకు [illegible] నం. 3-6-205/1 నందు గల ఖాళీ భూమి. [illegible] నం. 5 లో గల స్టేటుమెంటులో రిజిస్టర్డుదారుని పేరును [illegible] చూపబడింది. TSLR యొక్క కాలం నం. 20 నందు [illegible] పేరును రామస్వామి తండ్రి లక్ష్మయ్యగా చూపబడింది. [illegible] అడుగులు లేదా 6.00 చ. గజములు.

[illegible]హిమాయత్‌నగర్ వెడల్పు చేసేందుకై ప్రజోపయో[illegible] ఈ దిగువ తెల్పిన భూమి విస్తీర్ణం 6.00 చ.గ.లు గాని [illegible]వగా తక్కువగా గాని గల భూమి అవసరమైవున్నదని [illegible] యొక్క G.O.Ms. No. 713 తేది 1982 [illegible] అధికారాలు సంక్రమించి వున్న జిల్లా కలెక్టరు [illegible]సేకరణ చట్టములోని సెక్షన్ 6 క్రింద ఇందుమూలముగా [illegible]. సదరు చట్టంలోని సెక్షన్లు 3 మరియు 7 క్రింద కలెక్టర్ [illegible]టకు గాను అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, [illegible]సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిని నియమించినారు [illegible]మిని స్వాధీనపరచుకోడానికి వీరికి ఉత్తర్వులివ్వబడ్డాయి. [illegible] 9(1) లో తెలియజేసిన విధంగా నోటీసు ప్రచురింపబడిన [illegible]రోజుల గడువు కాలం తీరిన పిదప సదరు భూమిని స్వాధీన [illegible] జిల్లా కలెక్టరు హైదరాబాదు వారు చట్టంలోని సెక్షన్ 17 [illegible] (1) క్రింద తెలియజేస్తున్నారు. సదరు భూమి తాలూకు [illegible] డిప్యూటీ కలెక్టరు. భూసేకరణ (ఎం.సి.హెచ్) హైదరాబాదు [illegible]లో వుంచబడింది. దీనిని ఆఫీసు వేళలలో ఎప్పుడైనను [illegible]చ్చును.

[illegible]దు తాలూకా : ముషీరాబాద్ గ్రామం : గగన్‌మహల్

[illegible]యికి చెందిన ఈ భూమి ముషీరాబాద్ తాలూకా, గగన్‌మహల్ [illegible]హాయత్‌నగర్ (టి. ఎస్. నం. 18/5 వార్డు నంబర్ 60, బ్లాకు [illegible]) నందు గల పి. నం. 3-6-205/1 నందు గల ఖాళీ భూమి. [illegible] నం. 5 లో గల స్టేటుమెంటులో రిజిస్టర్డుదారుని పేరును [illegible]గా చూపబడింది, TSLR యొక్క కాలం నం. 20 నందు [illegible] పేరును రామస్వామి తండ్రి లక్ష్మయ్యగా చూపబడింది. 4 చ. అడుగులు లేదా 6.00 చ. గజములు.

(సం) కలెక్టరు
హైదరాబాదు జిల్లా

పాక్ అణ్వస్త్రాలు ఆ ప్రాంతం భద్రతకే ముప్పు: అమెరికా

అట్లాంటా, అక్టోబరు 17

పాకిస్తాన్‌లో అణుశక్తి అభివృద్ధిపట్ల అమెరికా ఆందోళన చెందుతోందని అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీ జాన్ వైట్‌హెడ్ ప్రకటించారు. వారం రోజుల నేపాల్ సందర్శన ముగించుకొని స్వదేశం తిరిగివెడుతూ శ్రీ వైట్‌హెడ్ పాకిస్తాన్ అణ్వస్త్రాలను తయారుచేయ దనే తాము ఆశిస్తూ వుంటామని అన్నారు. అలా తయారుచేయడం వలన ఆ ప్రాంతంలో స్థిరత్వానికి ప్రమాదం ఏర్పడ వచ్చునని చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతూ తాము శ్రీ రాజీవ్‌గాంధీలో పెక్కు అంశాలపై చర్చలు జరిపామని, వాటిలో ఆర్థిక, రాజకీయ వివరాలు, పాకిస్తాన్ అణుశక్తి అభివృద్ధిపట్ల భారత్ ఆందోళన కూడా వున్నాయని తెలిపారు.

"అది దక్షిణాసియా రాజ్యాల లోని అమెరికా రాయబారుల సమావేశం గత వారంలో జరిగింది. అప్పుడు మేము ఈ ప్రాంతం పరిమాణాలను అమెరికా ప్రయోజనాలను సమీక్షించాము. ఈ ప్రయోజనాలు అధికం అవుతున్నాయి. అప్పటిస్తాన్ మినహా తతిమా రాజ్యాలతోనూ సంబంధాలు ఇంకా పటిష్ఠము. అర్థవంతము అవుతున్నాయి. ఈ ప్రాంతం వ్యవహారాలకు అమెరికా ప్రాముఖ్యం ఇస్తూనే వున్నది.

అఫ్ఘనిస్తాన్‌లో పోరాటంకొనసాగుతుంది. సోవియట్ దళాల ఉనికి కూడా కొనసాగడం, అక్కడి హత్యాకాండ మేము విరమిస్తున్నాము. రాజన్న కొద్ది మాసాలలో ఏదైనా ఒప్పందం కుదుర్చుకొని పోరాటం ముగించడానికి సోవియట్ అంగీకరిస్తుందని ఆశిస్తున్నాము"

పాకిస్తాన్‌లో సైనిక పాలన చట్టబద్ధం

పార్లమెంటులో ప్రధానమంత్రి శ్రీ మహమ్మద్‌ఖాన్ జునేజో ప్రకటించినట్లు గత ఈ ప్రాంతం పరిమాణాలను అమెరికా 8 ఏండ్ల సైనికపాలనను చట్టబద్ధం చేసే బిల్లుపై తగాదా పరిష్కారమయిందని, ప్రతిపక్షాలు రాజీచేసుకున్నాయని ప్రకటించాడు. దీనినుండి ఆ బిల్లును ఇక కొద్దిరోజులలో ఆమోదిస్తాడు.

సైన్యంపై కేసులు పెట్టడానికి యీ బిల్లు అవకాశమివ్వదు. పైగా పెక్కు సైనిక కొనసాగుతున్నవి రాజ్యాంగంలోకి చేర్చబడులాయి. ఇక సైనికపాలనం శాశ్వతంగా సమాధి అవుతుందని ఆయన చెప్పాడు.

27 ఫెంచి హెలికాప్టర్లు కొనుగోలు

లండన్, అక్టోబరు 17 :

ఫ్రాన్స్ ఎయరో స్పాటియల్ హెలికాప్టర్లను కొనాలని భారత్ నిర్ణయించినట్లు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ మొన్నటికి తెలియజేశారు.

27 హెలికాప్టర్ల విలువ దాదాపు రూ. 40 నుంచి 50 కోట్ల దాకా వుంటుందని ఆయన తెలిపారు. దీనిలో కొంత మొత్తం ఫ్రాన్స్ ప్రభుత్వం గ్రాంటు రూపంలో అంద చేస్తుందని ఆయన చెప్పారు.

ఉగాండాలో గెరిల్లాల దాడులు

నైరోబీ, అక్టోబర్ 17

కాలిగు ప్రభుత్వ సైనిక దళాలు తాము హతమార్చామని మొత్తం పశ్చిమ ప్రాంతమంతా తమ ఆధీనంలోనే ఉందని ఉగాండాలోని ప్రధాన గెరిల్లా వర్గం నేషనల్ రెసిస్టెన్స్ ఆర్మీ [illegible] తెలిపింది.

కంపాలకు నైరుతిదిశగా ఉన్న ప్రాంతం తమ దళాల ఆధీనంలో ఉందని తాము సైనిక శిబిరాలను పట్టుకున్నామని ఇంకా లోనికి ప్రవేశించలేదని ఎన్.ఆర్.ఎ. తెలిపింది.

రైతుల సరికొత్త నిరసన

అహ్మదాబాద్, అక్టోబరు 17 :

ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తున్నందుకు, తమ ఉత్పత్తులకు తక్కువ ధరలు ముట్టజెబుతున్నందుకు నిరసనగా నవంబరు 10వ తేదీన మహారాష్ట్రలో రైతులు సరికొత్త సందర్భంలో నిరసన వ్యక్తం చేయనున్నారు.

మహారాష్ట్రలోని ప్రధానజాతీయ, రాష్ట్ర రహదార్లపై కదలకుండా నిలబడతారు. వారిని పోయే వాహనాలను ఆపి, అందులోని వారికి ఓ పువ్వో ఆకో అందజేస్తారు.

రైతుల కష్టాలను పట్టణ పోలీసులకు తెలియజెప్పడానికి ఈ విధంగా నిరసన ప్రదర్శిస్తున్నామని షేత్కారీ సంఘటనాయకుడు శ్రీ శరద్ జోషి చెప్పారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది పేదలను నిస్సహాయులను పట్టణ పోలీసులను సంతోష పెట్టడానికి ఉద్దేశించినట్లు కనబడుతున్నాయని ఆయన చెప్పారు.

ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలు చెప్పారు.

బళ్లారి వాయిదూత్ సర్వీస్ ప్రారంభం కానివైనం

బళ్లారి, అక్టోబరు 17 :

వాయుదూత్ సర్వీసు బళ్లారికి మంగళవారం ప్రారంభం కావాల్సి ఉండగా, కారణం తెలియకుండానే అది ఆగిపోయింది. ఈ సర్వీసుకు క్లియరెన్సు పత్రాలలో రాక ఎవరికి ఏమీ తెలియని పరిస్థితిలో ఇది జరిగింది.

ఈ సర్వీసు ప్రారంభించడానికి కర్ణాటక గవర్నరు శ్రీ ఏ.ఎస్. పెర్నర్ వచ్చారు. విమానాశ్రయంలో అరగంట వేచియుండి హైదరాబాదునుంచి విమానం రానందున తిరిగి వెళ్ళిపోయారు.

రక్షణ, పౌర విమానయాన శాఖలు విమానం ఇక్కడ దిగడానికి తొలుత అనుమతి ఇవ్వలేదని విదితమైంది. ఈ ప్రారంభోత్సవం గవర్నరు కార్యక్రమంలో ఉందని చెప్పాక అనుమతి లభించింది కాని, అప్పటికే సమయం మించిపోయింది.

విమానాలు నడిచే వేళలు కాని, ప్రయాణచార్జీలు గాని ఎవరిని అడిగిన తెలియలేదు. ఈ టిక్కెట్లు అమ్మివ్వని యాత్రాభివృద్ధి సంస్థకే వివరాలు తెలియవని తెలిసింది. అసలు ప్రారంభోత్సవానికి ఆహ్వానాలూ పంపలేదు.

సిక్కుల విడుదల

లండన్, అక్టోబరు 17

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ బ్రిటన్ పర్యటనకుముందు పెద్దఎత్తున నిరోధకచట్టం క్రింద అరెస్టు చేయబడిన 16 మంది సిక్కులు, జమ్ము-కాశ్మీరు విమోచన సంఘటన నాయకులలో పలువురు విడుదల చేయబడ్డారు.

విటమిన్ "ఏ" లోపం నివారణకు 5 కోట్ల డాలర్ల కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టోబరు 17 :

విటమిన్ "ఏ" లోపం వలన ఏటా 5 లక్షల మంది బాలలకు అంధత్వం కలుగుతున్నది. ఈ లోపాన్ని తొలగించడానికి ప్రపంచ ఆహార సంస్థ 5 కోట్ల డాలర్ల బడ్జెట్‌తో ఒక దశ వర్ష కార్యక్రమాన్ని ప్రారంభించింది. సంస్థ డైరెక్టరు జనరల్ శ్రీ హాలెడన్ మాలర్ ఈ విషయం తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య వివరాల మహాసభ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం అమలు అవుతున్నది.

విటమిన్ "ఏ" మాత్రలు ఏటా రెండే రెండు వేసుకుంటే పిల్లలకు దృష్టిలోపం ఏర్పడదు. ఒకమాత్ర లేదు పావాలా.

పిల్లల ఆహారంలోకూడా విటమిన్"ఏ" బాగా వుండాలి. ఇందుకు తల 1 కి అయ్యే సాలుసరి ఖర్చు రూపాయి లోపే వుంటుంది.

భారత్, ఇండోనేషియాలలోను కొన్ని ఆఫ్రికన్ దేశాలలోను విటమిన్ "ఏ" లోపం ఎక్కువగా వున్నది.

ఖమ్మంజిల్లా వెనుకబడ్డప్రాంతాల్లో తపాలా అభివృద్ధి

హైదరాబాదు, అక్టోబరు 17 :

కొత్తగూడెంలో తపాలా సిబ్బందికి గాను నిర్మించిన 9 ఇళ్ళ సముదాయానికి ఈ నెల 12వ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి. సైదులు ప్రారంభోత్సవం జరిపారు.

కొత్తగూడెంలో మరో 12 ఇళ్ళ బ్లాక్. పాల్వంచలో 6 ఇళ్ళు నిర్మించబడినట్లు ఖమ్మంలో 25ఇళ్ళకు త్వరలో ప్రారంభోత్సవం జరుగుతుందని వెనుకబడిన ప్రాంతాలలోని కూనవరం వెంకటాపురంలో కొత్త పోస్టాఫీసు భవనాలు నిర్మించబడుతున్నాయని శ్రీ సైదులు చెప్పారు.

ఖమ్మంలోని సెయింట్ మేరీస్ పోలియో రీహాబిలిటేషన్ కేంద్రానికి పాల్వంచలో తర్మల్ విద్యుత్ కేంద్రం తాలూకు మహిళా సమాజానికి పోస్టల్ ఏజెన్సీల లైసెన్సులను శ్రీ సైదులు ప్రదానం చేశారు. కొత్తగా ప్రాంతాలకు తపాలా అందజేసేందుకు పల్లెసీమలలో ఆర్డీఓ బస్సులు నడిచేట్లు చూచేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.

వరంగల్ ఐ.ఎం.ఎ. నూతన కార్యవర్గం

వరంగల్, అక్టోబరు 16

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లాశాఖకు అధ్యక్షుడు డా. ప్రభాకర్‌రావు ఉపాధ్యక్షులుగా డా. శ్రీరాం, డా. టి.సర్వింహారెడ్డి, డా. కుటుంబరావు, కార్యదర్శిగా డా. సంపత్‌రావారాం, కోశాధికారిగా డా. బుచ్చిరెడ్డి, కేంద్ర ప్రతినిధులుగా డా. పట్టాభిరామారావు, డా. విశ్వనాథరావు, రాష్ట్ర ప్రతినిధులుగా డా. సుధాకర్‌రెడ్డి డా. అంజనీదేవిలు ఎన్నికయ్యారు.

DEPARTMENT OF ATOMIC ENERGY
HEAVY WATER PROJECT

Advt. No. 7/85

Applications are invited for the following temporary posts reserved for SC/ST candidates in Industrial Establishment of Heavy Water Project, Manuguru-507 117, Khammam Dist. (AP).

CATEGORY—I : **SCIENTIFIC ASSISTANT 'B'** : No. of posts : 3 (Two SC and One ST). *Qualifications and Experience* : Diploma in Mechanical/Chemical/Electrical/Electronics/Instrumentation Engg. (3 yrs. after SSC) with one year experience preferably in erection, testing and commissioning of high capacity boilers, turbines, auxiliaries, handling of electronic instruments and other equipment in the operation/maintenance of a big Chemical Plant. *Scale of pay* : Rs. 470-15-530-EB-20-650-EB-25-750.

CATEGORY—II : **MALE NURSE** : No. of posts : 1 (SC). *Qualifications and Experience* : (i) SSC Passed; (ii) Nursing 'A' grade certificate with 3 years hospital experience or Nursing Assistant class III and above from armed forces. *Age limit* : Not more than 45 yrs. as on 1.7.1985. *Scale of pay* : Rs. 455-15-560-EB-20-700.

CATEGORY—III : **STENOGRAPHER (Jr)** : No. of posts : 2 (One SC and One ST). *Qualifications and Experience* : SSC or its equivalent with a minimum speed of 40/80 words per minute in typing/stenography. *Age limit* : Not more than 30 yrs. as on 1.7.1985. *Scale of pay* : Rs. 330-10-380-EB-12-500-EB-15-560.

CATEGORY—IV : **UPPER DIVISION CLERK** : No. of posts : 1 (Reserved for SC). *Qualifications and Experience* : Graduate of a recognised University with not less than 50% marks in the aggregate in the Degree. *Desirable* : Knowledge in typing. *Age limit* : Not more than 30 yrs. as on 1.7.1985. *Scale of pay* : Rs. 330-10-380-EB-12-500-EB-15-560.

CATEGORY—V : **LOWER DIVISION CLERK** : No. of posts : 2 (1 reserved for SC and 1 for ST). *Qualifications and Experience* : (i) SSC or its equivalent with not less than 50% marks in the aggregate. (ii) Minimum speed of 30 words per minute in English Type Writing. *Age limit* : Not more than 26 yrs. as on 1.7.1985. *Scale of pay* : Rs. 260-6-290-EB-6-326-8-366-EB-8-390-10-400.

CATEGORY—VI : **WATCHMAN** : No. of posts : 5 (3 reserved for SC and 2 for ST). *Qualifications and Experience* : VIII Standard pass or equivalent. Persons must be Ex-servicemen and should possess good physique. Must be able to read and write English & Hindi. *Age limit* : Not more than 45 yrs. as on 1.7.1985. *Scale of pay* : Rs. 196-3-220-EB-3-232.

In addition to salary, the candidates who are appointed will be eligible to other allowances from time to time admissible to Central Govt. employees of similar status stationed at Manuguru, Khammam Dist.

Applications typed on plain paper containing the following particulars should reach to the Administrative Officer, Heavy Water Project, Manuguru, Khammam District, A.P.-507 117 on or before 26th October, 1985.

Physical Standard : Height : 160 cms. Weight: 45.5 kg. (Relaxable if the candidate is otherwise medically fit). Applicable for Cat. I—Post: SCIENTIFIC ASST. 'B' ONLY.

Ear: Drum should be perfectly free from perforation.

Colour Vision : Normal. Vision: 6/6.

1. Advertisement No. and Post for which applied. 2. Full name (in block letters beginning with surname). 3. Father's name. 4. Date of birth. 5. Nationality. 6. Married/single. 7. Permanent residential address. 8. Address for correspondence. 9. Whether belongs to Scheduled Caste/Scheduled Tribe (if so, name of the caste/tribe). 10. Academic qualifications including technical qualifications, showing the details of examinations passed, year of passing, name of the University or Board, percentage of marks. 11. Details of appointment held with salaries drawn from time to time (indicating the name of employer, exact period of service, nature of duties and reasons for leaving). 12. If a pensioner, the particulars regarding pension, gratuity etc. 13. Names and addresses of two referees (not relatives). 14. Particulars viz. name, designation, unit etc. of relatives if any employed in DAE or its constituent units. 15. Physical standard, Height, Weight. 16. Number and value of postal orders attached. 17. List of documents attached. 18. Any other information the candidate may desire to give in support of his application and 19. Signature of applicant.

Note : *Incomplete Applications and those with defective postal orders will be summarily rejected. No correspondence will be entertained in respect of such applications. Applications received after the prescribed Last Date also will not be accepted.*

Applications should be accompanied by (i) Copies (not original) of mark sheets and certificates in support of (i) educational qualifications, (ii) date of birth, (iii) experience, (iv) belonging to SC/ST (applies to SC/ST candidates only) (v) Defence service discharge certificates (applies to ex-defence personnel), duly attested by a Gazetted Officer of Central/State Government. (2) Two character certificates (in original) from Gazetted Officers of Central/State Government. (3) One passport size photo duly attested and (4) Crossed Indian Postal Order (non-refundable) for Rs. 20 (1/4th in the case of SC/ST candidates) drawn in favour of Accounts Officer, Heavy Water Projects, Bombay. Disabled Defence Service Personnel and dependants of Defence Service Personnel killed in action are exempted from attaching the postal orders to their applications. Other things being equal, ex-servicemen and dependants of Defence Service Personnel killed in action will be preferred. Appointment will be made subject to the candidates being found medically fit by the competent authority.

Incomplete applications and those with defective postal orders will be summarily rejected. No correspondence will be entertained in respect of such applications. Candidates already employed in Government service or other public bodies should apply through proper channel.

Candidates called for interview will be paid to and fro railway fare as admissible under Rules.

davp 85/281

ఆంధ్రసచిత్ర వారపత్రిక తప్పకచదవండి

రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు, కడప

భూ సంపాదన చట్టము 1, 1894 సెక్షన్ 6 నోటిఫికేషన్‌లోని సారాంశము యొక్క

ప్రకటన

రెవ. వి. 4038/83 తేది : 2-10-1985

యిందు మూలముగా గాలివీడు రెవెన్యూ మండలములోని అరవీడు మరియు గాలివీడు గ్రామస్థులకు తెలియ జేయడమేమనగా అరవీడు మరియు గాలివీడు గ్రామ పొలం లోని యీ దిగువ షెడ్యూలులో కనబరచిన 12.35 ఎకరముల భూమిని కుషాయతి జలాశయము కాల్వలకు గాను భూ సంపాదన చట్టము సెక్షను 6 క్రింద తీసుకొనదలచి యున్నారు. సెక్షను 3 [illegible] భూ సంపాదన చేయు విషయములో [illegible] డివిజనల్ ఆఫీసరు వారిని కలెక్టరుగా [illegible]న్నారు. సెక్షను 3 (1) ప్రకారము వారి కాబడిన నోటిఫికేషన్ ప్రచురణ తేదీ లగాయతు 15 దినముల తరువాత సదరు భూమిని ప్రభుత్వము వారు స్వాధీనము చేసుకుంటున్నారనియు మరియు సదరు భూమి యొక్క ప్లాను కడప రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో పరిశీలార్థము కార్యాలయ పని వేళల యందు వుంచబడినదనియు తెలుపడమైనది.

షెడ్యూలు

గాలివీడు రెవెన్యూ మండలము కడప జిల్లా		అరవీడు మరియు గాలివీడు గ్రామములు	
సర్వే నెంబరు పట్టాదార్ల పేర్లు (సర్వశ్రీ)		అనుభవదార్ల పేర్లు (సర్వశ్రీ)	విస్తీర్ణము
అరవీడు గ్రామం			
488/7బి	మియాదస్తూ సాబ్	కొండారెడ్డి భాషా తండ్రి	0-07
7ఇ	"	పీరాన్‌సాబ్	0-27
488/8బి	మియాసన్నె సాబ్	"	0-07
/9బి	"	"	0-04
488/10బి	"	లాలు మహబూబ్ వలీ	0-05
488/11బి	మియాదస్తూ సాబ్	కొండారెడ్డి భాషా	0-03
488/12బి	మియా సన్నేసాబ్	వరాయి సాహెబ్ పీర్	0-85
491/2	బి. సంజీవయ్య	బి. రామన్న	0-69
493/1బి	"	షేక్ దస్తగిరి సాబ్	0-04
493/2బి	శ్రీమతి దాకల మంగమ్మ	శ్రీమతి దాకల మంగమ్మ భర్త శేషయ్య	0-10
495/2	మసలాని షకీలా రెడ్డి	మసలాని షకీలా రెడ్డి	0-69
497/2	రోళ గంగిరెడ్డి	శ్రీమతి కూర్మయ్య గారి చిన్నక్క భర్త గంగిరెడ్డి	0-59
499/1బి	గుమ్మా గంగిరెడ్డి	శ్రీమతి మసలాని గంగిరెడ్డి	0-25
499/2సి	గడ్డము గంగిరెడ్డి	-డిటో-	0-54
499/3సి	పుల్రా పుత్తిన్న	గడ్డము చిన్న గంగిరెడ్డి	0-15
499/4సి	గడ్డం గంగిరెడ్డి	గడ్డం సుబ్బిరెడ్డి తండ్రి గంగిరెడ్డి	0-30
499/6సి	గుమ్మా గంగిరెడ్డి	మసలాని గంగిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	0-26
500/1బి	మసలాని పక్కీరా రెడ్డి	కె. వెంకట రమణ రెడ్డి	0-17
500/2సి	"	-డిటో-	0-20
565/1ఎ	పన్నీ సుబ్బారెడ్డి	సుబ్బారెడ్డి తండ్రి పుల్లారెడ్డి	0-06
566/1బి	ఎ. మునెప్ప	షేక్ గౌస్ పీర్	0-94
567/3ఇ	షేక్ మహమ్మద్‌సాబ్	షేక్ గౌస్ పీర్ తండ్రి సుహమ్మద్ సాబ్	0-20
			4-85
గాలివీడు గ్రామము			
1456/2	వెలిజిండ్ల రోశప్ప	వెలిజిండ్ల వరదరాజులు	0-94
1461/2	కుమ్మర బందలూరు పెద్దన్న	పి. వెంకట రమణారెడ్డి	0-44
1462/1బి	లక్కి రెడ్డి వెంకటరమణారెడ్డి	పి. రామచంద్రరాజు	0-59
1469/2	తుమ్మ గింజల గంగన్న	బొమ్మిశెట్టి చిన్నప్ప	0-37
1488/బి2	కె. పీతారామయ్య	కె. సుబ్రమణ్యం	0-79
1489/1బి	బొమ్మిశెట్టి గంగులు	బొమ్మిశెట్టి గంగులు	0-20
1489/బి3/	3బి. దాసరి సుబ్బయ్య	బి. రామకృష్ణారెడ్డి	0-42
1647సి/2బి	చొక్కా గంగన్న	1. జి. లక్ష్మయ్య 2. జి. వెంకట రమణారెడ్డి	0-74
1577/బి2	యం. నాగయ్య	యం. నాగయ్య	0-82
1578/2	ముదిశెట్టి రెడ్డెన్న	యం. వెంకట లక్ష్మమ్మ భర్త రెడ్డన్న	0-69
1586/2	బండి వెంకటాచారి	బి. సూర్యనారాయణ	1-51
1636/2	కుమ్మర పెద్దన్న	కుమ్మర రామన్న	0-30
1637/2	పి. అదిరాజు	పి. చెంగల్రాజు	0-59
			6-50

భూ సంపాదన చేయు అధికారి
మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు,
కడప.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Barheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones : 36992, 35867.

kiron/apco/854

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధనవత్సర సం. ఆశ్వయుజ శు. పంచమి : శుక్రవారం

1985వ సం. అక్టోబరు 18 : శుక్రవారం శు. పంచమి : సా. 5.46 జ్యేష్ఠ : వ. 8.25 వర్జ్యం : రా 10 56 మొదలు 12.28 వరకు.

1985వ సం. అక్టోబరు 19 : శనివారం శు. షష్ఠి : సా. 3.41. మూల : వ. 1.59 వర్జ్యం : వ. 12.28 మొదలు 1.59 వరకు. రా: 11.15 మొదలు 12.48 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

[మహాభారతము]

శ్రీ క్రోధనవత్సర సం. ఆశ్వయుజ శు. పంచమి : శుక్రవారం

శ్రీమతి థాచర్ హామీ

ప్రపంచం అంతటా దౌర్జన్యవాదుల సమస్య తీవ్రంగా ఉంటోందంటే అతిశయోక్తికాదు. దౌర్జన్యాలద్వారా సామాజిక, రాజకీయ పరిణామాలు తీసుకురావచ్చునని నమ్మేవారు కేవలం ఇప్పటివారు కారు ఆసియాలో, యూరోపులో, అమెరికాలో పెద పదవులలో ఉండేవారి హత్యలు ఎన్నయినా జరిగాయి. అయితే భూగోళంమీద రవాణా, ప్రచారసాధనాలు బాగా అభివృద్ధి చెందటంతో వివిధ ప్రాంతాలలో నివసించే జనంమధ్య పరస్పర సంబంధాలు బాగా పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు రాజకీయ సిద్ధాంతానికి ఎక్కువ ప్రాముఖ్యంకూడా ఉంటుంది. ప్రస్తుతం గెరిల్లాల ప్రతిష్ఠ తక్కువగా ఏమీలేదు. గెరిల్లాలు దౌర్జన్యవాదులు కాకపోతే మరేమిటారు. భారతదేశంలో దౌర్జన్యవాదులు ఎక్కువగా ఉందనే అంగీకరించాలి ఉదాహరణకి తమిళనాడులో శ్రీలంక దౌర్జన్యవాదులకి ఆదరణ లభిస్తోందంటే సత్యదూరం కాదు. పంజాబులో దౌర్జన్యవాదులు ఓడిపోయారన్న అభిప్రాయం బాగా ప్రచారంలో ఉంది. ఈ అభిప్రాయం అంత సరయినది కాదనిపిస్తుంది. కి.శే. లోంగోవాల్‌ని దౌర్జన్యవాదులు ఒక గురుద్వారాలోనే చంపివేశారు కాని ఆయన దౌర్జన్యాలని స్పష్టంగా ఖండించిన వారుకారు. [ప్రభుత్వంవారు పోలీసువికాని సైన్యాన్ని కాని బాడిగా దౌర్జన్యమే అనే వాదం ఉంది. దీనిని ఖండించటం కష్టం.] కి.శే. భిండ్రాన్‌వాలే పద్ధతులని ఆయన ఖండించారనటానికి వీలులేదు. శ్రీమతి ఇందిరాగాంధీని చంపినవారి తాలూకు వారిని ఆయన "సకోపాలు" కప్పి గౌరవించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకి దక్షిణంగా ఉన్న కొన్ని దేశాలలో దౌర్జన్యాలు చేస్తున్న వారికి అమెరికా ప్రభుత్వంవారి సహాయం లభిస్తోందన్న ఆరోపణలు వెలువడుతూ ఉంటాయి. అలాగే ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో రష్యావారి సహాయంతోదౌర్జన్యాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు సయితం వెలువడుతూ ఉంటాయి. భారతదేశంలో ఉండే దౌర్జన్యవాదులకి పాకిస్తాన్‌లో బారిమద్దతు ఉన్నదంటే నమ్మబుద్ధి వేసుంది.

ఏది ఏమయినప్పటికి కొంతకాలంగా భారతదేశాన్ని దౌర్జన్యవాదుల సమస్య పీడిస్తోందంటే సత్యదూరం కాదు. ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీని హత్య చెయ్యటానికి ప్రయత్నిస్తున్నవారు కొందరు బ్రిటన్, అమెరికా సంయుక్తరాష్ట్రాలు, కెనెడాలలో స్థావరాలు ఏర్పాటుచేసుకుని ఉన్నారని చెప్పబడుతూ ఉంటుంది. శ్రీ రాజీవ్‌గాంధీ ఇంగ్లాండు వెళ్ళి బిటిషు ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్‌ని కలుసుకున్నప్పుడు దౌర్జన్యవాదులని స్వదేశానికి రప్పించుకుని చట్టం ప్రకారం విచారణలు జరిపేందుకు వీళ్ళు కుండాలని అడిగారు. శ్రీమతి మార్గరెట్ థాచర్ కూడా కొంతకాలం కింద ఐర్లాండ్ దౌర్జన్యవాదుల హత్యా ప్రయత్నానికి గురియయి ఎలాగో తప్పించుకోగలిగారు. శ్రీ రాజీవ్‌గాంధీ సూచన ఆమెకి నచ్చినట్లే తోస్తుంది. వివరాలు ఇంకా వెలువడలేదు కాని త్వరలోనే బిటన్-భారత్ దేశాలు దౌర్జన్యవాదుల విషయమయి ఏదో ఒకరకం ఒప్పందం చేసుకోగలవని ఆశించవచ్చు ఇటువంటి ఒప్పందాలు ప్రపంచం మొత్తమీద జరిగినా మంచిదే అనిపిస్తుంది

కాలాకాలంగా ఇంగ్లాండు సామ్రాజ్యంలో ఒక భాగంగా ఉన్న భారతదేశం ఇంకా ఎన్నోవిధాలుగా బ్రిటన్‌తో సంబంధాలు కొనసాగించుకుంటూనే ఉంది. ఇక్కడ ఇంకా ఇంగ్లీషు భాషదే ప్రధానస్థానంగా ఉంటోంది. బ్రిటిషు మేధావుల ప్రభావం ఇక్కడి వారిమీద చాలా ఎక్కువగానే ఉంటోంది. అటువంటప్పుడు యీ రెండుదేశాల మధ్యనా వ్యాపార సంబంధాలు అధికంగా ఉండటం సహజం. భారతదేశం అధునిక ఆయుధ సామగ్రిని సంపాదించుకుంటున్నప్పుడు బ్రిటన్‌లో తయారయిన వాటినికొనటానికి ప్రయత్నించటంలో వింత ఏమీలేదు అంతర్జాతీయ రాజకీయాలలో తటస్థంగా ఉండే దేశాలు సయితం ఆయుధాలని పెద్దఎత్తున తయారుచేసి అమ్ముతూ ఉంటాయి.

దక్షిణ ఆఫ్రికాలో నల్లజాతివారు దారుణంగా అణిచివెయ్యబడుతున్నారు. ఆదేశంలో అపార్తైయిడ్ లేదా జాతివివక్షణ విధానానికి ఆఫ్రికానర్ జాతి తెల్లవారే ఎక్కువగా తమబాటు ఇస్తున్నారు. ఇంగ్లీషుజాతి తెల్లవారు మొత్తంమీద దీనికి అంత సుముఖంగా లేరని అనవచ్చు. అందుచేతనే శ్రీ రాజీవ్‌గాంధీ అపార్తైయిడ్ వ్యతిరేకంగా జరగతున్న ఉద్యమానికి శ్రీమతి మార్గరెట్ థాచర్ సహకారం అడిగారని అనుకోవాలి. [అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు శ్రీ రీగన్ దక్షిణ ఆఫ్రికామీద ఆర్థిక ఆంక్షలు విధించటానికి ఒప్పుకున్నారు.] ఆమె ఎంతవరకు అంగీకరించారో తెలియటం లేదు. కాని సుమారు నూటఏభయి సంవత్సరాలక్రింద బానిస పద్ధతిని రద్దుచేసిన బ్రిటన్ అపార్తైయిడ్ నాశనం చెయ్యటానికి చేయూత ఇవ్వగలదని ఆశించాలి.

జాతిసేవలో దక్షిణ మధ్య రైల్వే

పూర్వకాలంలో ఒక చోటినుంచి మరొక చోటికు ప్రయాణించటమంటే ప్రాణాంతకంగా వుండేది, ఈ రోజున రైలు పదుపాయం ఏర్పడి మనాయాసంగా ప్రయాణాలు సాగుతున్నాయి.

భారత రైల్వేలలో 1966వ సంవత్సరం అక్టోబరు 2వ తేదీన దక్షిణమధ్య రైల్వే విభాగం ఏర్పాటైంది. బాట సౌలభ్యం ప్రజల సౌకర్యాలను, ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని యీ విభాగం తన సేవలను మెరుగు పరచుకోవటంలో అభివృద్ధి పొందిస్తోంది.

ఎస్. కె. దత్తా
జనరల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే

ప్రాముఖ్యత

దక్షిణ మధ్య రైల్వే విభాగం దేశంలో విశిష్ట ప్రదేశాలను కలుపుతూ రైళ్లను నడుపుతున్న ప్రముఖ విభాగం. అంత నగరాలతో సహా విజయవాడ, హుబ్లీ, గోవా, బొరింగాబాదు, తిరుపతి మొదలైన స్థలాలకు యీ విభాగం రైళ్లను నిర్వహిస్తోంది.

అదనంగా ఎక్స్‌ప్రెస్సు రైళ్లను ఏర్పాటుచేసి ప్రజల అవసరాలను తీర్చటానికి పనులను సమీకరించుకుంటోంది. కృష్ణా గోల్కొండ, గోదావరి, ఆంధ్రప్రదేశ్, కోణార్క్, మీరజ్, కాకతీయ, సింహాద్రి ఎక్స్‌ప్రెస్సు రైళ్లు ప్రజల ప్రయాణావసరాలను చాలా వరకు తీరుస్తున్నాయి.

ఈ సంవత్సరం హైదరాబాదు, మద్రాసు ఎక్స్‌ప్రెస్సులు ప్రవేశపెట్టటం వల్ల చాలాకాలంగా దక్షిణ ప్రాంతానికి వెళ్ళే ఎక్స్‌ప్రెస్సు లేని కొరత తీరింది. ఉదయం ఎక్స్‌ప్రెస్సు కాకినాడ దాకా పొడిగించ టం వల్ల స్కూళ్ళు, కాలేజీల వారి డిమాండు నెరవేర్చినట్లయింది కాచిగూడా, అజ్మీర్ ఎక్స్‌ప్రెస్సును అయిదురోజుల సర్వీసుగా పొడిగించారు అక్టోబరు 1 నుండి గుంటకల్లు, ఇతరత్రా వానింద రైళ్ళను హోస్పేటవరకు పొడిగించారు.

రవాణా

ప్రజా వినియోగం కోసం పనులను ఒకస్థానంనుంచి మరొకస్థానానికి రవాణా చేయటం అత్యవసరం. రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే మంచి పరిణామం సాధించింది. ప్రతి సంవత్సరం రవాణా ఏడు నుండి ఎనిమిదిశాతం పెరుగుతోంది.

1974 ప్రాంతాలలో 16 నుండి 17 మిలియను టన్నుల పనులను రవాణా చేసే దక్షిణ మధ్య రైల్వే 1982.83 సంవత్సరాలలో 20 మిలియను టన్నులకు చేరుకుంది గత సంవత్సరం 22.5 మిలియను టన్నుల లోడింగు జరిగింది. ఈ సంవత్సరం 24 మిలియను టన్నుల రవాణా లక్ష్యంకాగా సెప్టెంబరు నెలాఖరుకు 0.6 మిలియను టన్నుల లోడింగు అదికంగా జరిగింది.

విజయవాడ డివిజన్‌లోని ఉలవపాడు స్టేషన్‌కు చెందిన గ్యాంగ్‌మన్ శ్రీ బి. లింగంకు రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీ మాధవరావు సింధియా 1985 ఆగస్టు నెలకు సంబంధించిన "మ్యాన్ ఆఫ్‌ది రైల్వే" అవార్డుమ బహూకరించినప్పటి ఫొటో

భద్రత

భద్రతా చివరయాలలో కూడా యీ విభాగం ప్రముఖంగా అభివృద్ధిపొందిస్తోంది. 1984 85 సంవత్సరంలో అత్యంత సమర్థవంతంగా భద్రతా నిర్వహణ జరిగింది. [illegible] సిబ్బందిని. ప్రతిభావంతమైన ఉద్యోగ పర్యవేక్షణలు 400 మంది ఉద్యోగులకు యీ సంవత్సరం రెండు లక్షల పాతిక వేల రూపాయల బహుమతులను అందజేశారు.

భోజన సౌకర్యం

ప్రయాణీకులకు భోజనం, ఫలహారాలు అందించే సేవలను మెరుగుపరచటే ప్రయత్నాలకు దక్షిణ మధ్య రైల్వే అధిక ప్రాధాన్యతనిస్తోంది. ప్రయాణీకుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా వారికి కార్డులను అందిస్తోంది. భోజన విభాగం ఆధునికీకరణ, పునర్వ్యవస్థీకరణలకు ప్రాముఖ్యస్థానం ఇస్తున్నారు. ఈ విషయంలో ఆదాయపు పద్దులలో భోజన విభాగాలను కాజీపేట, విజయవాడలలో వెలకట్టారు

సేవా విభాగాలు

ప్రయాణీకుల సూచనలు, ఫిర్యాదులు కాయకల్పతా కృషి చేస్తోంది.

ఎక్స్‌ప్రెస్సు రైళ్లలో రిజర్వేషను వివరాలు టి.వి.లో చూపుతున్నారు. అంతేకాక హైదరాబాదు, విజయవాడ, హుబ్లీల నుండి ప్రయాణికులయ్యే ఇంగ్లీషు, తెలుగు, కన్నడ పత్రికలలో కూడా ప్రచురిస్తున్నారు. హైదరాబాదు "బి" రేడియో స్టేషను కూడా యీ వివరాలు ప్రసారం చేస్తోంది.

హైదరాబాదు, [illegible] రేడియో స్టేషన్లలో ప్రతిరోజూ మూడు పాట్లు దూర ప్రయాణ రైళ్ల రాకపోకల వేళలను ప్రసారం చేస్తున్నారు.

విధి నిర్వహణలో ప్రశంసనీయంగా నిర్వర్తించిన వారిలో ఒకరిని ప్రతి దినమూ "మేన్ ఆఫ్‌ది మంత్"గా ఎంపిక చేసి, వారినుండి "మేన్ ఆఫ్‌ది రైల్వే"ను ఎన్నుకొని తగిన బహుమతులను అందజేయటం ద్వారా రైల్వేల సేవలను మెరుగు పరచే యత్నం చేస్తున్నారు

మూడో దశాబ్దంలోకి అడుగిడబోతున్న దక్షిణ మధ్య రైల్వే ప్రజల సేవకు తన కాయకల్పతా కృషి చేస్తోంది.

సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటయిన సేవాకేంద్రం

చలపతి-గణపతి — కళ్యాణి



లేఖలు

ప్రాతికేయుని విజ్ఞప్తి

అయ్యా నేను పి.టి.ది సంస్థకూ, పెయిల్ అంగ దినపత్రికకూ కరస్పాండెంటుగా పనిచేసేవాడి. 2 సం॥ల నుండి కి పర్యాయములు నాకు పక్షవాతం చిహ్నములు నిద్ర కుదిరేటాలు, కుదిచేయి పడిపోయినవి, ఒక నెల రోజుల తీవ్ర వైద్యం చేయించి నిద్రాల పస్థితి చేకూరినది, నిరసం, నిద్రాములు పోలేదు.

పి. యస్. పి. ఎలాగు అస్పత్రిలో న్యూరాలజీ స్పెషలిస్టులచే పరీక్ష చేయించుకొంటిని. ఈ వ్యాధిపేరు "పెరినిస్" అనియూ. ఓ లేక రిమ్యాయములు వచ్చిన పిమ్మట శాశ్వత పెరాలిసిస్ వ్యాధిగా మారి మొత్తం దీనుండల వ్యవస్థను నాశనం చేసి ప్రమాదం వస్తుందని వైద్యులు చెప్పిరి. ఈ వ్యాధి నివారణ నిమిత్తం. చేయ వెల్లూరు అస్పత్రిలోని "పరిలెట్ హాస్పిటల్" వెన్నెముక అవలేషన్ భరించే శక్తి నాకులేదు. శ్రీ సంపాదకులు చేయించుకొనవలెనని చెప్పిరి వెల్లూరు అస్పత్రిలో ఈ వైద్యం నిమిత్తం రు. 18 000/-లు ఇచ్చి అగును. తిరిగి మరి ఒకసారి ఈ పెరినిస్ వ్యాధి రాకుండగానే నేను ఈ వైద్యం వెంటనే చేయించుకొనవలెను.

నా కుటుంబమునకు నేనే ఆధారము. పిల్లలు ఇంకనూ చదువుచున్నారు ఈ వ్యాధివలన పొత్రికేయవృత్తి చేయలేక న్యూనతను చెప్పుచున్నాను. ఇంత ఇచ్చు ఎలువంటి ప్రతిఫలనే కనపరచి "ఎదుగల రాణి" అనే బిరుదును పొందకం చేసుకుంటుందని ఆశిస్తున్నాను.

పి. ప్రసాద్ (డిజ-సిలో) ద్వారకా నగర్, విశాఖపట్నం-680016

పందేమాతరం

అయ్యా భారత స్వాతంత్ర్య సమరంలో ఎందరో దేశభక్తులు తత్వర్థనలాకం చేసట్టుకుని "వందేమాతరం" అంటూ బ్రిటిషు కిరాతకుల తుపాకి గుండ్లకు బలై పోయారు.

భారత జాతీయ కాంగ్రెసు సూరేంద్ర నందిగ జరుపుకుంటున్న జరపబడుతూంటే అనాటి త్యాగమూర్తుల యెడల గౌరవ సూచకంగా "వందేమాతరం" గీతాన్ని భారత జాతీయ గీతంగా పరిగణించాలని ప్రభావి. జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కోంది. రాష్ట్ర స్వాతంత్ర్య సమర యోధుల సంఘాలు కూడ ఈ లక్ష్యసాధన కొరకు ప్రయత్నించవలసిందిగా మనవి చేస్తున్నాను. "వందేమాతరం"

ఆర్. వెంకటరావు, శ్రీలక్ష్మీ నిలయం ఇన్లపేటపురం పిడి, శ్రీకాకుళం.- 532001

బర్నాలా

అయ్యా, అకాలిదళ్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా, అకాలిదళ్ జాతీయ అధ్యక్షుడు శ్రీ సూర్జీత్‌సింగ్‌బర్నాలా ఎన్నిక పట్ల నాకు చాలా ఆనందాన్ని కల్గుచేసింది.

పంజాబ్‌రాష్ట్రములో శాంతి,సౌభాగ్యాలు నెలకొల్పుటకు ఆయన తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

ఏ. సూర్యనారాయణ, నారాయణపురం (విశా).

జెయిలీ సీరియల్

జీవనసమరంలో...కమల

కె. నిర్మల

[గత సంచిక తరువాయి]

26 తన కొడుకుని ఈ పరిసరాలనుదూరంగా పంపేసింది కరుణ.

ఆ విద్య చాగుపడాలనే ఉద్దేశ్యంతో, హాస్టల్లో చేర్పించింది. అతని చదువు పట్టిమంగా సాగేందుకూ. అతను క్రమశిక్షణలో, కట్టుబాట్లలో పెరిగేందుకు...అతనిని విడిచి. తాను గుండెను చిక్కబట్టుకున్నది కరుణ. విద్యను దూరంగా తరిమేసాడే అన్న వ్యథను మనస్సులోనే అనుభవించింది. రోహిత్ నుంచి తన విద్య పోవటమేగాక, అతని బుద్ధులకుకాదీ, చదువుకుకాదీ ఒక్క పైసాకూడా తీసుకోలేదామె, అతి పట్టుదలగా.

భర్త ప్రాధేయపడి డబ్బుఇవ్వబోయినా, పొడుగుగా తిరస్కరించింది కరుణ.

ఎంతో గట్టి ప్రయత్నంచేసి ఒక ప్రైవేటులో ఓ చిన్న ఉద్యోగాన్ని సంపాదించుకుని, ఆ జీతాన్ని ప్రతినెలా హాస్టలుకూ, తన విద్యకూ వంపించేది.

ఇరుగుపొరుగు చిన్నపిల్లలకు ట్యూషను చెప్పి మరికొంత డబ్బును కూడబెట్టింది. ఆ డబ్బునే తన కొడుకు ఉన్నతవిద్యకు వెచ్చించింది.

తన కొడుకు వాఙ్మయం పూర్తిగా కానే వీలుకలిస్తానని, భర్తమంది ఎటువంటి ఆర్థిక సహాయం తాను పొందనని నిష్కర్షగా చెప్పేసింది.

ఆ మాటలకూ, ఆ మాటలలోని స్థిరత్వానికీ చెక్కుచెదరని ఆమె ధైర్యానికీ, ఆమెలోని ఆత్మవిశ్వాసానికీ, ఆ పట్టుదలకూ, ఆ పర్యవసానానికీ...నిశ్చాత్తాపంతో కుదిలిపోయాడు రోహిత్.

తన తప్పునూ, ఆపోన్నీ కాస్త ఆలస్యంగా తెలుసుకున్నాడతను.

భార్యముందు మొదటిసారిగా తలవంచాడు సిగ్గుతో, పశ్చాత్తాపంతో కుమిలిపోతూ శంకర్ వస్తున్నాడన్న ఆనందం. హృదయంలో అలజడి. అంతరంగంలో [illegible] వాడ, సంతోషం రెండూ [illegible] కొడుకు [illegible] ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

ఆలోచనలు మార్చ్ వేసి తరదలై పోతూనే ఉంటాయి.

ఇన్ని సంవత్సరాల కాలం తన్నకొడుకును చూడకుండా ఎల్లా ఉండగలిగాడా అని మదనపడ సాగింది.

కొడుకు దూరంగా ఉంచిన తన దుష్టత్వానికి,తనను తానే నిందించుకున్నాడు తన పేరే చెప్పనేమకున్నందుకు. తనను పొడుపదరాతిగా చూసినప్పుడు, తనమీద ఏవగింపు కలుగుతూ, తనకు దూరంకావటానికి సంతోషంగా ఇష్టపడుతూ...అయినకు [illegible] చేసాడు. అనాడు, నిన్నూ.

ఈనాడు తనవిద్య...తన రక్తాన్ని పంచుకునివిష్టనతనకొడుకు...వస్తున్నాడు [illegible] ఇన్ని సంవత్సరాలు తనకు దూరమై, పెరిగిన్నవయస్సులో. ఉన్నతమైన విద్య [illegible] బాల్యంలోని చిన్నూ మనస్సే తెలుపుతోంది.

ఈనాటి యువకుడి స్వభావం, ప్రవర్తన, మన్ను ఆ దంపతులిద్దరికీ నూతనమే అనరిదిగం.

"ఏమిటి, మమ్మీ, నాన్న ఇద్దరూ అల్లా దిగాలుగా, వంకుకుని కూర్చున్నారు అన్నయ్యొస్తున్నందుకు మా మమ్మీకూడా, ఆనందంతో నాకే సర్ప్రైజ్‌ను చేస్తున్నారు. మైడియర్ పేరెంట్స్, మంచి గుడ్‌న్యూస్ అయ్యింది. అయ్యాక నోటితో అన్నయ్యకు స్వాగతం పలకాలి మరి. నేనేమో...మాలాగానే...అంటే... హీరోకి చెల్లెమ్మలాగా హుందాగుణ్ణుకుని రెడీగా ఉంటాను. [illegible] అన్నయ్యా, చెల్లెలా కలసి ఓ పాటకూడా పాడేస్తే. బాగుంటుందేమో మమ్మీ. "కూడు నాన్నా, యామ్ ఆ కరెక్ట్." చిలిపిగా అన్నది అర్చిత.

తూటరి మాటలకు నవ్వేస్తూ, "పోవే కొంపెల్లా..." అంది కరుణ.

"అవును, పోతాను, మరి నా పెళ్ళి ముహూర్తంకూడా కుదిరాక, ఆ మూడు ముప్పు వేలుంటేసి పెళ్ళికొట్టేస్తాడు. ఆడపిల్లలిద్దరూ అత్తారింటికి వెళ్ళిపోయాక మీకు వెంకటుండదు ఎండుకంటే కొడుకు పనిచేస్తున్నాడుగా మనది ధైర్యం..." అన్నది. అరిందాలాగా.

"ఆ మాటలు విశదమయితే ఎంత బాగుండును. కొడుకు [illegible] కోరలు, కొడుకు వారి ఏర్పాటులో తన ఇల్లు సంకెనరనం కా? [illegible] మనస్సులో పరివర్తనం కలగుతోంది.

కాని...కాని...తమకంటలే అన్నట్టుగా: తల్లినే ఉండి. బాల్యంలోనే దూరంగా తరిమేశాను. మాట్లాడేమో. తన్నతల్లి లాలనలో పెరగలేదు. అలాంటివాడు గతాన్ని మరచి. తమమధ్య ఉండిపోతాడా! ఊహు...నాలేవం."

ఆమె నయనాల నుంచి వెచ్చని కన్నీళ్లతోటు జారాయి

ఆమె మనస్సులోనే అనుకున్నది "లోపి. వాడివి కన్నతల్లి [illegible] కలిగింది వాడేకాదు ప్రయోజకుడయినాడు. తన [illegible] ప్రతి [illegible]

ఆమె ఆలోచనలకు అంతరాయంగా బయట టాక్సీ ఆగిన శబ్దం ఉత్సాహంగా, ఒక్క గెంతులో వాకిట్లోకి వెళ్ళిపోయింది అర్చిత.

"మమ్మీ, డాడీ ..అన్నయ్యొచ్చేశాడు అన్నయ్యొచ్చేశాడు దేవుడా [illegible] తమ పేరే చెప్పనేమకున్నందుకు. తనను పొడుపదరాతిగా చూసినప్పుడు, తనమీద ఏవగింపు కలుగుతూ, తనకు దూరంకావటానికి సంతోషంగా ఇష్టపడుతూ...అయినకు [illegible] చేసాడు. అనాడు, నిన్నూ.

ఈనాడు తనవిద్య...తన రక్తాన్ని పంచుకునివిష్టనతనకొడుకు...వస్తున్నాడు [illegible] ఇన్ని సంవత్సరాలు తనకు దూరమై, పెరిగిన్నవయస్సులో. ఉన్నతమైన విద్య [illegible] బాల్యంలోని చిన్నూ మనస్సే తెలుపుతోంది.

ఈనాటి యువకుడి స్వభావం, ప్రవర్తన, మన్ను ఆ దంపతులిద్దరికీ నూతనమే అనరిదిగం.

"ఏమిటి, మమ్మీ, డాడీ

శ్రీషిరంధ్రపు శృంగారం

ప్రౌఢ ఆంధ్ర కవులు శృంగార రసాన్ని కవితలలో నంత బోధగా కాకపోయినా లక్షణకారులు కవిపండితులు. కవులలో ఈ రసమే వీరి నెక్కువగా ఆకర్షించినట్లు తోచుతుంది. వీరికి దివిమీద ఇంత ఆసక్తి ఎందుకు వుండటానికి కారణ మేమిటో ఎవరికీ తెలుసుకోగలుగు రీతిలో చెప్పి నట్లు లేదు. కేవల రిసెర్చ్ ప్రారంభించిన మాకు పి.హెచ్.డి. డిగ్రీ చేయకుండానే అశ్లీలశృంగార ప్రవాహంలో అలా కొట్టుకు పోయి, కనుగొన్న వివరాలను అందరిం దుకుంటూ కవిత గడి పేశారేమో తెలియదు. ఏది ఏమైనప్పటికీ ఆంధ్ర కవులు శృంగారానికి పెట్టింది పేరనటంలో సందేహం లేదు. "ఈ శృంగార రసం ఏమి పుణ్యం చేసుకుందో గాని ఒక యుగంలో అందల మెక్కింది. మరో యుగంలో అంధారి పెక్కింది. ఒక యుగంలో మరదాల మేనాలో వయసెంచింది. ఇంకో యుగంలో కోడలు గుర్రాల దగ్గిరో సవారీ చేసింది అన్ని యుగాల్లోనూ ఉత్సవాలు, పూరేగింపులు చేయించుకుంది." అంటాడు శ్రీ తూనాటి దొణప్ప.

శ్రీ పుడిన సహజ సంబంధాన్ని విరసీంచాలని ఎవరి ఉద్దేశం కాదు. శ్రీముఖమే మూడ కూడదని నిర్మాణించు కున్న ఒక మతవాదాన్నుగాని ఆ మధ్య దేశ విదేశాల్లో తన మతాను యాయుల్ని కలగు చుంటూ, వారి కొంతమంది జ్ఞానోధన చేస్తూ, వర్తమానిస్తున్న సమాజంలో, అలాంటి విచిత్ర మతగుడుపుడు కూడా ప్రపంచ వ్యాప్తంగా అక్షరాలా ప్రచారమవుతే, అతను లండన్ ఏరిపోర్టుకు వస్తుందగా అతడి పుదవ శిష్యవర్గం అతడి చుట్టూ మూగి, అతడి కట్టుపోకి పోర్టులోకి తీసి శ్రీ మీదా వడ కుండామా, అక్కడి శ్రీ కక్షు అతడిమీద విజయ కుండామా దాని కర్థాన విధంగా గొనుగూడాడుట. దేవిని పుడుపులు పాటించే పరదా ఆదారమని పేర్కొనవచ్చు. శ్రీ మానవ్వే చూడకూడదనే ఇంతగా కఠోర నియమం పెట్టుకున్న వాడు ప్రాణాలలో మొత్తంమీద తక్కువగానే వుంటాడు. నియమం ఉన్నట్లుగా చెప్పుకునే వాడం దక్కువనేమో కాని, అమలు జరిపే వారి సంఖ్య అత్యల్పంగా ఉంటుంది. కాబట్టి శ్రీ ముఖం చూడటమే పాప మన్నట్లుగా భావించి అలాంటి అసహజమైన, అక్రమమైన అమానవ నియమం ప్రతిపాదించే మనిషిని ఏదో పెరిపావిగా భావించి తరిలేయాలి.

అంగాంగవర్ణన

కవి, పొడుగుకాళ్ళ శ్రీ యొక్క దేహ భాగాలను వర్ణించే [illegible] అలరారుతూ లక్ష్మీ [illegible] లను తొలగించి అనంతపురంలో జిల్లాస్థాయిగా కొన్ని పారిశ్రామిక అభివృద్ధి పథకం (ఇ. డి. పి.) కింద కొన్నాళ్ళక పారిశ్రామికవేత్తలుగా కాలుపెడుతున్న అర్హులు మంది అర్హులగల ముప్పయిమందిని ఎన్నుకుని, వారికి అడుగుజాడల పారిశ్రామిక శిక్షణ ఇప్పిస్తాడు. రాష్ట్రప్రభుత్వం సహకారంతో భారతదేశ పరిశ్రమల అభివృద్ధి సంస్థయైన వారు (ఐ. డి. బి. ఐ) రూపొందించిన ఇ. డి. పి. (ఎంటర్ ప్రెన్యూరియల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) పథకాన్ని ఐ. డి. బి. ఐ. అనుబంధమైన "అపిబో" (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ అండ్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్) అనే పారిశ్రామిక సలహా సంస్థ చేస్తోంది.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అనుకూలంగా, కొన్నాళ్ళక్రితం ఇ. డి. పి. పథకం అమలు తగు శిక్షణ ఇప్పించాలంటే ఈ ఇ. డి. పి. పథకం దేశంలో అన్ని ప్రాంతాలలోనూ ఆయా ప్రాంతాలనుండి ఐ. డి. బి ఐ కి అనుబంధ సంస్థలయిన పారిశ్రామిక సహాయ సంస్థలు చేపట్టుతున్నాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆపిబో సంస్థ ఇ. డి. పి. 1978వ సంవత్సరంలో చేపట్టి, అన్ని ప్రాంతాలలోనూ శిక్షణ నిర్వహిస్తున్నది ఈ పథకం వల్ల జిల్లా కేంద్రాలలోను చుట్టుపక్కల గ్రామాలలోనూ దిన్నతరహా పరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమల సంఖ్య దుడుకుగా పెరగటానికి అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. అడుగుజాడ పథకంగా రూపొందించబడిన ఈ ఇ. డి. పి. ముఖ్య ఉద్దేశ్యం. యువకులలోనూ నిరుద్యోగులలోనూ, పారిశ్రామిక చైతన్యం కలిగించి తద్వారా పారిశ్రామిక రంగాన్ని విస్తరించడం.

అనంతపురం జిల్లాలో పెన్నేం బదుకొమ్మిపల్లి జిల్లాపరిషత్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీ అశోక్‌కుమార్ తిగిడి గారిచే ప్రారంభింపబడిన ఈ పథకంలోని అడుగుజాడలలోనూ విభిన్న స్థాయిలలో పారిశ్రామికప్రోత్సాహకర్యం దాపికి శిక్షణ ఇవ్వ బడుతుంది ఈ పథకం అనంతపురం జిల్లాలో ఇడిపి కోఆర్డినేటర్ శ్రీ ఏ. ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతూ ఉంది.

మొదటివారం శిక్షణా తరగతులలో పారిశ్రామిక రంగంకు చెందిన ప్రభుత్వ యంత్రాంగాన్ని, అధికారులను, బ్యాంకులను సరిపయం చేస్తాడు, ప్రియులిలు ఏ ఏ పరిశ్రమలపై ఉత్సాహం చూపుతున్నారో తెలుసుకుని, ఎలాంటి పరిశ్రమలకు మంచి అవకాశాలున్నాయో తెలియజేస్తాడు. రెండవ వారంలో ముఖ్యఅతిథిగా డైరెక్టర్ హోదాలో వున్న సైకాలజిస్టు డాక్టర్ శ్రీనివాసమెళయ్ గారిచేత "అచీవ్‌మెంట్ మోటివేషన్ ప్రోగ్రాం"ను నిర్వహించారు.

మూడవవారంలో పరిశ్రమలనుదృష్టిలో వుంచుకుని అకౌంట్స్, ప్రాజెక్టు రిపోర్టుల గురించి, మార్కెట్ సర్వే ఏ లా చేయాలి అనే పద్ధతుల గురించి వివరిస్తాడు. ఈ తరగతులను నిర్వహించడానికి ముఖ్యంగా బ్యాంకు అధికారులను ఆహ్వానిస్తాడు. తదుపరి నాలుగవ, ఐదవ వారంలో అభ్యర్థులు తమ తమ పరిశ్రమలకు మార్కెట్ సర్వేచేసి, స్వయంగా ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేస్తాడు.

చివరి ఆరవవారంలో "ఫాక్టరీ మేనేజిమెంటు" గురించిన కార్యక్రమాలు వివరిస్తూ ప్రయోగించేత ఎస్. ఎస్ ఐ క్రింద వారి ప్రాజెక్టులను రిజిస్టరు చేయంది, చివరిలో ఏర్పాటయ్యే అధికారుల సమావేశంలో వీరికి ఋణాలు మంజూరుచేయాలని నిర్ణయిస్తాడు.

"అపిబో" ఇడిపి కోఆర్డినేటర్ శ్రీ ప్రభాకర్ ఇంతకుముందు కడప జిల్లాలోనూ, కర్నూలు జిల్లాలోనూ ఇ. డి. పి నిర్వహించాడు. "చాలా చురుకుగా ముందుకు వచ్చిన కొత్తవారులు మంచి రెస్పాన్సు, పట్టుదల, దక్షత కలవాడుగా వున్నాడు. అయితే ఎగిన పలహా సహకారాలు వారికి లభించాయి. ఇ. డి. పి. వల్ల వారికి విజయమైన త్రోవ కల్పించడానికి "అపిబో" చేస్తున్న కృషి, యిస్తున్న చేయూత, కొత్తవారికి యువత నేర్కొల్పే పరిశ్రమల అభివృద్ధికి దాంది అవుతుందని భావిస్తున్నాను" అని ఆయన అన్నాడు.

యువశక్తిలో దాగివున్న కొత్తవారిక పారిశ్రామికుడికి వెలుగుచూపి పరిశ్రమలను స్థాపించాలనేదే ఇ. డి. పి. ఉద్దేశ్యం పారిశ్రామిక రంగానికి ఎంతో ఆరోగ్యకరం.

—శ్రీనామసేవ హరికృష్ణ



ఇ. డి. పి. ప్రారంభోత్సవంలో అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ అశోక్‌కుమార్ తిగిడిగారు ప్రసంగిస్తున్న ప్పటి చిత్రం.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభ స్వామి

128 వ సర్గ

తతోద్వివిదమైందాభ్యాం నీలాయద వరంతమః
సర్వాన్ కామగుణాన్ దివ్య ప్రదదేవతు రాధినః 87

అలాగే మైందద్వివిదులకు, సర్వ వానర సేనాపతి అయిన నీలునకు తాతిరత్నాలతో కానుకలిచ్చాడు శ్రీరాముడు.

సర్వాసర్వే మహాత్మానః పతస్తే వానరర్షభాః
విసృష్టాః పార్థివేంద్రేణ కిష్కింధాంప ముపాగమన 88

మహారాజు శ్రీరాముని చే యదోచితంగా సంతృప్తిగా పారితోషికాలు పొంది వానరవీరులంతా రాముని అనుమతితో వెనుదిరిగి కిష్కింధకు చేరారు.

సుగ్రీవో వానరశ్రేష్ఠోదృష్ట్వా రామాభి షేచనం
పూజితశ్చైవ రామేణ కిష్కింధాం ప్రావిశత్సురీమ్ 89

వానరేంద్రుడు సుగ్రీవుడు రాముని పట్టాభిషేకం కళ్లారా చూసి మనసారా అభినందించి రాముని మన్ననపొంది కిష్కింధా పట్టణానికి మరలివచ్చాడు.

రామేణవర్య కామైశ్చ యదార్హం ప్రతిపూజితః
అర్థ్వా కులదనం రాజా లంకాంప్రాప విభీషణః 90

అన్నివిధాలా తన కోరిక సవలమై రాముని చే సత్కారాలు పమృద్ధిగా పొంది లంకారాజ్యానికి సుస్థిరంగా అధిపత్యం సంపాదించి విభీషణుడు పరమానందంగా లంకకు తిరిగివచ్చాడు.

[సశేషం]

దినఫలం

18-10-1985 శుక్రవారం శక: సం: 1907 — ఆశ్వయుజం-26

* మేషం : వ్యాపారంలో సూచనపందా ఏర్పడనున్నది. భారీ వ్యాపారమయితే సుకరంగా, లాభదాయకంగా, ఉత్సాహజనకంగా కొనసాగుతుంది.
* వృషభం : ఇదివరకటి స్థితికన్న కొంత మెరుగు కనిపిస్తుంది. ధనలబ్ధి, మనశ్శాంతి, ఉద్యోగమందలివృద్ధి, వృత్తియందు మేలుచేకూరుతుంది.
* మిథునం : కానివారి వర్గమున్నది, ఒకరకంగ కనిపెట్టవలసిన అగత్యమున్నది. అవకాశం ఇడుగకుండా కనిపెట్టాలి. మీదుచేసే వృత్తియందు కొంత మెరుగు ఏర్పడనున్నది.
* కర్కాటకం: బలవంతంగా ఒకానొక విషయంలో మీదు లొంగిపోవలసిందే. ఉద్రేకంవలన మాటలు పడవలసిన అగత్యమున్నది. వస్తువులు పోగొట్టుకుంటారేమో! జాగ్రత్త.
* సింహం : అనవసరంగా బంధుపోషణ ఏర్పడుతుందేమో జాగ్రత్త! కుటుంబ సంబంధికి లోటురాకుండా చూచుకోండి. ఇంటికి కావలసిన వస్తువులు పేకరించుకోనున్నాడు.
* కన్య : ఇష్టబంధువులో, కావలసినవారో ఇల్లు చేరగలదు, పరిసరమామతో మనస్పర్థలుండవచ్చు. జాగ్రత్త! వ్యాపారమందు శ్రద్ధతక్కువకావటం గమనిస్తాడు.
* తుల : బంధుమూలకంగా విరోధంరాకుండా చూచుకోండి. కుటుంబానందం కుంటుపడకుండా చూచుకోండి. లేనిపోని వ్యవహారాలలో తలదూర్చి బాధపడకండి.
* వృశ్చికం : ఇంట శుభం జరుగగలదనే వార్త వింటారు. దూరబంధువులు ఇంటికి రాగలరని గ్రహిస్తాడు. అతిథి, అభ్యాగతుల అదరించవలసిన దినమే.
* ధనుస్సు : రాశీయంగా అనుకూలత లేదు. కొద్ది వ్యవహారాలు అనుకూలంగా సాగిరావు. వ్యవహారరీత్యా పెద్దగా మేలు జరుగదని తెలిసికోగలడు.
* మకరం : ముఖ్య బంధువులను కలసికొనుటకు. ముఖ్య వ్యవహారాలు పరిష్కరించు కొనుటకు. ధనవంతుల కలసికొనుటకు అనువైన దినం.
* కుంభం : ఉత్తమ ఫలదాయక దినం. రోగులు ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడవలె. వృత్తియందు పెంపు ఉద్యోగరీత్యా స్వల్ప ప్రయాస.
* మీనం : అశాంతం నెరవేరుతుంది. అప్పులుంటే వసూలవుతాయి. అధికంగా ఖర్చుకూడ చెప్పదగిన సమయం. ప్రయాణాలందుకూడ జాగ్రత్త అవసరం.

—విద్వాన్ కోట సత్యరింగయ్య శాస్త్రి

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రదర్శన

అనంతపురం, అక్టోబరు 17: రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య వ్యతిరేకమైన లని కోరుతూ స్థానిక హెడ్ పోస్టాఫీసు ఆవరణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ప్రదర్శన నిర్వహించారు.

బ్రిటిష్ పాలనలో ఉద్యోగులను అణగదొక్కటానికి అటువంటి నిబంధనలు వారికి అవసరమయ్యాయి. కాని స్వేచ్ఛగా వాయకులకు ప్రజాస్వామిక దేశంలో వారి అవసరమేమిటో అర్థం కావటం లేదని వారు జిల్లా కలెక్టరుకు సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

ఉద్యోగిని తన వాదనను వినిపించే అవకాశం లేకుండా తొలగించవచ్చునని సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పువల్ల ప్రభుత్వానికి అత్యధికమైన అధికారాలు లభిస్తున్నాయని, ప్రధానమంత్రిని కాల్చివేసిన విద్రోహులకు కలిగించిన అవకాశం కూడా ఉద్యోగులకు కల్పించలేదని వారు అన్నారు.

అత్యున్నత న్యాయస్థానం అటువంటి తీర్పు యివ్వటం వల్ల ఆ నిబంధనలను తొలగించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరటం మినహా గత్యంతరం లేకుండా పోయిందని వారు విచారం ప్రకటించారు. రాజ్యాంగంలోని ఆ నిబంధనను తొలగించి ఉద్యోగ భద్రత చేకూర్చాలని. ఉద్యోగులను రెండవ తరగతి పౌరులుగా చూడటం మాని. వారికి తమ ప్రాథమిక హక్కులను వినియోగించుకునే అవకాశం కల్పించాలని వారు తమ మెమొరాండంలో డిమాండు చేశారు.

తపాలా ఉద్యోగుల నిరాహారదీక్ష

